RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

పాములపాడులో బిఎస్ఎఫ్ జవాన్లతో కలిసి కవాతు

పాములపాడు,ప్రజలు ఎటువంటి గొడవలకు పాల్పడకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించిన సిఐలు, ఎస్ఐలు.

పాములపాడు:-మండల కేంద్రమైన పాములపాడు లో బిఎస్ఎఫ్ జవాన్లతో కలిసి ఆత్మకూరు రూలర్ సిఐ నాగభూషణం, ఆత్మకూరు టౌన్ సిఐ లక్ష్మీనారాయణ, పాములపాడు ఎస్సై జి.అశోక్, కొత్తపల్లి ఎస్సై హరిప్రసాద్, వెలుగోడు ఎస్సై భూపాలుడు ల ఆధ్వర్యంలో ఇద్దరు బిఎస్ఎఫ్ ఎస్ఐలు, 30 మంది బిఎస్ఎఫ్ కానిస్టేబుళ్లు, పదిమంది సర్కిల్ సివిల్ పోలీస్ సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ నుండి ఎస్సీ కాలనీ చివరి వరకు కవాతు నిర్వహించి, బస్టాండ్ సర్కిల్లో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాములపాడు ఎస్సై జి.అశోక్, సిఐలు నాగభూషణం, లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎలక్షన్ లలో పట్టణాలలో కానీ, గ్రామాలలో కానీ ఎవరైనా, ఎటువంటి గొడవలకు పాల్పడకుండా, వివాదాలకు తావు ఇవ్వకుండా, స్వేచ్ఛాయిత వాతావరణంలో ప్రజలందరూ ఎక్కువ శాతం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

కర్నూలు సంపుటి : 03 సంచిక : 337 బుధవారం 13-03-2024 పేజీలు :04 వెల:రూ.2.00

డిఎస్సీ-2024 షెడ్యూల్‌లో మార్పులు

మార్చి 25 వ తేదీ నుంచి హాల్ టిక్కెట్లు

మార్చి 30 నుంచి ఏప్రిల్ 30 వరకు పరీక్షలు

14 రోజుల పాటు రెండు సెషన్స్ లలో నిర్వహణ

విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడి

విజయవాడ: రాష్ట్రంలో 6100 ఉపాధ్యాయుల నియామకం కోసం ప్రకటించిన డిఎస్సీ-2024 పరీక్షల షెడ్యూల్ లో మార్పులు చేసినట్లు విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. డిఎస్సీ-2024 పరీక్ష కోసం ఫిబ్రవరి 25 వ తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించిన సంగతి తెలిసిందే. ముందు ప్రకటించిన ప్రకారం ఈ నెల 15 వ తేదీ నుంచి డిఎస్సీ పరీక్షలు ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ, పలు కారణాల వల్ల ఈ పరీక్షలను మార్చి 30 వ తేదీ నుంచి ఏప్రిల్ 30 వరకు నిర్వహిస్తున్నామని మంగళవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మొత్తం 14 రోజుల పాటు రెండు సెషన్లలో పరీక్షలను నిర్వహించేలా టైం టేబుల్ ను రూపొందించామన్నారు. డిఎస్సీ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న వారు షెడ్యూల్ మార్పును గమనించాలని ఆయన సూచించారు. సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు(ఎస్జీటీ) అర్హతలను మార్చడం, టెట్ పరీక్షకు డిఎస్సీ పరీక్షకు మధ్యన తగిన సమయం ఇవ్వడం తదితర కారణాల వల్ల షెడ్యూల్ లో మార్పులు అనివార్యమయ్యాయని మంత్రి వివరించారు.సెంటర్లను ఎంపిక చేసుకోడానికి మార్చి 20 నుంచి వెబ్ ఆప్షన్ల ద్వారా అభ్యర్థులకు అవకాశం కల్పిస్తున్నామని, హాల్ టిక్కెట్లను మార్చి 25 వ తేదీ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. నూతన షెడ్యూల్ ద్వారా లభించిన అవకాశాన్ని అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకుని పరీక్షలకు సిద్ధం కావాలని మంత్రి బొత్స సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

గీతాంజలి మృతికి టీడీపీ, జనసేన ట్రోల్సే కారణం

మండిపడ్డ హోంమంత్రి తానేటి వనిత

చర్యలు తప్పవని హెచ్చరిక

అమరావతి,మార్చి12 : గీతాంజలి మృతికి టీడీపీ, జనసేన కార్యకర్తల ట్రోల్సే కారణమని హోంమంత్రి తానేటి వనిత అన్నారు. ఇప్పటికే ప్రాథమిక సమాచారాన్ని సేకరించామని తెలిపారు. కొంతమంది వ్యక్తుల సోషల్ మీడియా అకౌంట్స్‌పై నిఘా పెట్టామని చెప్పారు. గీతాంజలి ఎలాంటి రాజకీయాలు మాట్లాడలేదని..సీఎం జగన్ వల్ల తన కుటుంబానికి జరిగిన మేలు గురించే మాట్లాడిందని తెలిపారు. అలాంటి సాధారణ గృహిణి మీద కూడా ట్రోల్స్ వేసి ఆత్మహత్య చేసుకునేలా చేశారని విమర్శించారు. గీతాంజలి మృతికి కారణమైన ఎవరినీ వదిలేది లేదని అన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే కేసు నమోదు చేశామని, దోషుల సంగతి తేల్చుతామని చెప్పారు. మరో మహిళపై ఇలాంటివి జరగకుండా చర్యలు చేపడతామని తెలిపారు. గీతాంజలి కుటుంబానికి రూ.20 లక్షలు పరిహారం ప్రకటించినట్లు పేర్కొన్నారు. టీడీపీ, జనసేన శ్రేణులు గీతాంజలిపై దారుణంగా మాట్లాడారని మంత్రి రోజా పేర్కొన్నారు. గీతాంజలిపై అమానుషంగా మాట్లాడిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఐటీడీపీ, జనసేన హద్దుల్లో ఉంటే బాగుంటుందని హితవు పలికారు. మహిళలు ఘాటుగా స్పందించి పచ్చపార్టీలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. గీతాంజలి మరణం చాలా బాధాకరమని బొత్స ఝాన్సీ ఆవేదన వ్యక్తం చేశారు. గీతాంజలిని ప్రతిపక్షాలు వేధించడం దుర్మార్గ చర్య అని మండిపడ్డారు. ఆమె మరణానికి టీడీపీ, జనసేన వేధింపులే కారణమని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీల తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. గీతాంజలి మృతికి కారణమైన వారికి కఠిన శిక్ష పడాలని కోరారు. గీతాంజలి మృతి చాలా దురదృష్టకరమని మహిళా కమిషన్ మాజీ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. గీతాంజలి ఘటనను ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లినట్లు చెప్పారు. గీతాంజలి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సోషల్ మీడియా సైకోలను విడిచిపెట్టకూడదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గీతాంజలి మృతిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు స్పందించాలని డిమాండ్ చేశారు. టీడీపీ,జనసేన కార్యకర్తల వేధింపులను ప్రభుత్వం, మహిళాలోకం సీరియస్‌గా తీసుకుంటుందన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి పొందిన మేలును చెప్పడమే గీతాంజలి చేసిన తప్పా అని అన్నారు. గీతాంజలి మృతికి ప్రధాన కారణమైన అజయ్ సజ్జాను విడిచిపెట్టకూడదని అన్నారు విజయవాడ డిప్యూటీ మేయర్ శైలజారెడ్డి. అజయ్ సజ్జాను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గీతాంజలిని సోషల్ మీడియాలో వేధించి చనిపోయేలా చేశారని మండిపడ్డారు. మహిళలకు మంచి జరుగుతుంటే చంద్రబాబు, టీడీపీ వాళ్లు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు.

ఓఎన్జీసీ పైపులతో ఉపాధి పోయిన వారికి సాయం

23,459 మత్స్యకార కుటుంబాలకు రూ.161.86 కోట్లు

మత్స్యకారుల ఖాతాల్లో జమచేసిన సిఎం జగన్

గతంతో పోలిస్తే మత్స్యకారులకు ఎన్నో రెట్ల మేలు

అమరావతి,మార్చి12 : బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లో ఓఎన్జీసీ పైపులైను కారణంగా ఉపాధి కోల్పోయిన 23,459 కుటుంబాలకు ఐదో విడతగా రూ.161.86 కోట్లను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమచేశారు. దాంతో ఇప్పటివరకూ ఐదు విడతల్లో రూ.647.44 కోట్లను సీఎం జగన్ ప్రభుత్వం మత్స్యకారుల ఖాతాల్లో జమ చేసినట్లయ్యింది. మత్స్యకారు లకు పరిహారం జమ చేసే కార్యక్రమంలో సీఎం జగన్ మాట్లాడుతూ.. మత్స్యకారులను ఆదుకునే విషయంలో ఓఎన్జీసీ ప్రోయాక్టివ్‌గా పనిచేస్తోందన్నారు. ఒక్కో మత్స్యకార కుటుంబానికి నెలకు రూ.11,500 చొప్పున అందిస్తున్నాం అన్నారు. మత్స్యకార కుటుంబాలకు నష్టం జరగకూడదనే ఈ అడుగులు వేస్తున్నాం అన్నారు. ఎమ్మెల్యే సతీష్ క్రమం తప్పకుండా డబ్బు విడుదలకు ఒత్తిడి తీసుకువస్తూనే ఉన్నారుఅధికారులు కూడా చొరవగా ముందుకు అడుగులు వేసి మత్స్యకారులను ఆదుకోవడానికి చర్యలు తీసుకున్నారు. త్స్యకారులకు అందించే ఈ సహాయం ఐదోవిడత సహాయం అన్నారు. దాదాపు రూ.162 కోట్లు అందిస్తున్నాం. బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమచేస్తున్నాం. ఇప్పటివరకూ రూ.644 కోట్లు ఇచ్చాంఉపాధి కోల్పోయిన వీరందరికీ కూడా మంచి చేస్తున్నాం. 2012కు సంబంధించి రూ.8 కోట్లు జీఎస్పీసీ ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ అప్పటి చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. మనం అధికారంలోకి వచ్చిన మొదటి ఆరు నెలల్లో మత్స్యకారులకు మేలు చేస్తూ 78 కోట్లు 16 వేలకుపైగా మత్స్యకార కుటుంబాలకు ఇచ్చాం. మత్స్యకారులకు తోడుగా ఉండే విషయంలో రాష్ట్రప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసాను అధికారంలోకి వచ్చిన నాటినుంచి కల్పిస్తూనే ఉన్నాం. 1.07 లక్షల కుటుంబాలకు ఈ ఐదేళ్లలో మత్స్యకార భరోసాగా అందించిన సహాయం రూ.538 కోట్లు అందించాం. వేట నిషేధ సమయంలో వారికి సహాయాన్ని అందించాం. ఈ ప్రభుత్వం రాకముందు చంద్రబాబు హయాంలో ఐదేళ్లకాలంలో మత్స్యకార సోదరులకు ఇచ్చింది కేవలం రూ.104 కోట్లు మాత్రమేనని అన్నారు. రూ.4వేల నుంచి రూ.10వేలకు పెంచి ఒక్కో కుటుంబానికి అందిస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ మత్స్యకారులకు ఇంత సహాయం అందించడం లేదు. తంలో డీజిలుపై లీటరు మీద రూ.6లు సబ్సిడీ ఇస్తే, మనం రూ.9లకు పెంచాంగతంలో ఆ సబ్సిడీ ఎప్పుడు ఇస్తారో తెలిసేది కాదు, ఇప్పుడు డీజిలు పోయించుకున్నప్పుడే సబ్సిడీ ఇస్తున్నాం అన్నారు. ఈ విషయంలో గొప్ప విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చాం. దాదాపు 20 వేల బోట్లకు రూ.130 కోట్లకు పైగా సబ్సిడీ ఇచ్చాం. వేటకు వెళ్లే మత్స్యకారులు మరణిస్తే.. ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచి ఇస్తున్నాం. గతంలో ఎక్స్‌గ్రేషియా ఎప్పుడు వచ్చేదో తెలిసేది కాదని సిఎం జగన్ అన్నారు.అలాగే నిర్ణీత కాలంలో ఈ డబ్బు అందేలా చేస్తున్నాం అన్నారు. 75 కుటుంబాలకు ఇప్పటివరకూ సహాయాన్ని అందించాం. ఈమూడు కార్యక్రమాలే కాకుండా.. డ్రిల్లింగ్ కారణంగా నష్టపోయిన మత్స్యకారులకు ఉపాధి ఇస్తున్నాం అన్నారు. అలాగే ఆక్వా రైతులకు రూపాయిన్నరకే విద్యుత్ సబ్సిడీని అందిస్తున్నాం అన్నారు. దాదాపుగా రూ.3500 కోట్లు సబ్సిడీగా ఇచ్చాం. ఈ ఆరు పథకలు రూ.4913 కోట్లు అందించాం. ఇవికాకుండా నవరత్నాలు ద్వారా అందిస్తున్న సహాయం అదనం అన్నారు. తమ కాళ్లమీద తాము నిలబడాలనే ఉద్దేశంతో ప్రతి యాభై కిలోమీటర్లకు ఒక పోర్టు కాని, ఫిషింగ్ హార్బర్ లేదా, ల్యాండింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం. 10 హార్బర్లు, 6 ల్యాండింగ్ సెంటర్లు, 4 పోర్టులు వాయు వేగంతో నిర్మాణం చేస్తున్నాం. తీరంవెంబడి మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరిచాం. బ్లూ ఎకనామీని పెంచేలా చర్యలు తీసుకున్నాం అన్నారు. జువ్వలదిన్నె వద్ద నేరుగా ప్రారంభానికి నిర్ణయించాం. ప్రభుత్వం తీసుకున్న చర్యలు కారణంగా మత్స్యకారులు ఏవిధంగా లబ్ధి పొందుతున్నారో తెలియాలనే ఉద్దేశంతో నేనే స్వయంగా ఆ హార్బర్‌ను ప్రారంభిస్తాను అన్నారు. దీంతో ఇవ్వాల్టి కార్యక్రమాన్ని వాయిదా వేశాం. సముద్రాన్ని ఆధారంగా చేసుకొని చేపల వేట సాగించే రాష్ట్ర మత్స్యకారుల స్థితిగతులు పూర్తిగా మారిపోనున్నాయి. చేపల వేటకు పొరుగు రాష్ట్రాలకు వెళ్లే అవసరం లేకుండా స్థానికంగానే వేట కొనసాగించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.3,793 కోట్లతో నిర్మిస్తున్న పది ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండ్‌సెంటర్లలో మొదటిది అందుబాటులోకి వచ్చింది. నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె వద్ద రూ.289 కోట్లతో నిర్మించిన ఫిషింగ్ హార్బర్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ త్వరలోనే ప్రారంభించనున్నారు.

ఒకే వేదికపై మోడీ చంద్రబాబు, పవన్

గుంటూరు, మార్చి 12,ఏపీ రాజకీయాల్లో 2014 సీన్ రిపీట్ కాబోతుంది. మళ్లీ ఒకే వేదికపై ప్రధాని మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కనిపించనున్నారు. ఈ నెల 17న ప్రధాని నరేంద్ర మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ చిలకలూరిపేటలో పాల్గొన్నారు. బీజేపీ, జనసేన, టీడీపీ పొత్తులో భాగంగా చిలకలూరిపేటలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. చిలకలూరిపేటలోని బొప్పుడి ఆంజనేయస్వామి గుడి పక్కన సుమారు 150 ఎకరాల్లో ఈ సభ నిర్వహించనున్నారు. ఇప్పటికే ఈ స్థలాన్ని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పరిశీలించారు.టీడీపీ, జనసేన ఎన్డీఏలో చేరడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమం ఎక్స్ లో ట్వీట్ చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఎన్డీఏ అందరినీ కలుపుకుని, రాజకీయాలకు బలమైన వేదికగా మారుతోందన్నారు. మోదీ నాయకత్వంపై నమ్మకంతో ఇవాళ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు ఎన్డీఏలో చేరాయని అమిత్ షా తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ను ఎన్డీఏలోకి స్వాగతిస్తున్నామన్నారు. వీరితో భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను వేగవంతం చేస్తుందన్నారు.ఏపీలో బీజేపీ, జనసేన, టీడీపీ పొత్తుపై జనసేనాని పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. రాష్ట్ర విభజనతో దశాబ్ద కాలంగా రాజకీయ సంక్షోభం, అర్ధ దశాబ్దం వైసీపీ ప్రభుత్వ విధానాలతో అవినీతి, ఇసుక, విలువైన ఖనిజాల వంటి సహజ వనరుల దోపిడీ మద్యం మాఫియా, దేవాలయాలను అపవిత్రం చేయడం, టీటీడీని ఏటీఎంగా మార్చడం, బెదిరింపులు, సామాజిక, ఆర్థిక రాజకీయ గందరగోళం, ప్రతిపక్ష నాయకులు వారి పార్టీ కేడర్‌పై భౌతిక దాడులు, న్యాయవ్యవస్థను దుర్వినియోగం చేయడం, వ్యాపారులు , పారిశ్రామికవేత్తలను బెదిరించడం, ఎర్రచందనం స్మగ్లింగ్, 30 వేల మందికి పైగా మహిళలు అదృశ్యం, దళితులపై దౌర్జన్యాలు జరుగుతున్నాయని పవన్ కల్యాణ్ ఆరోపించారు. పొత్తుతో వైసీపీ ఓటమి లాంఛనమైందన్నారు. ప్రధాని మోదీ డైనమిక్, డేరింగ్ విజనరీ నాయకత్వంతో వైసీపీ అరాచకాలు ముగుస్తున్నాయన్నారు.బీజేపీ-టీడీపీ-జేఎస్పీ పొత్తుపై టీడీపీ అధినేత చంద్రబాబు ట్వీట్ చేశారు. ఎన్డీఏ కూటమిలో టీడీపీని భాగస్వామ్యం చేసినందుకు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ధన్యవాదాలు అని తెలిపారు. ప్రధాని మోదీ మార్గదర్శకత్వంలో పని చేయడానికి, ఏపీ ప్రజల కష్టాలు, బాధలను అంతం చేయడానికి మేమంతా ఎదురుచూస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, తెలుగు ప్రజల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన మధ్య పొత్తు కేవలం పొత్తు మాత్రమే కాదని, ఏపీ ప్రజలకు, దేశానికి సేవ చేయడానికి కట్టుబడి ఉన్న ముగ్గురు నేతల మధ్య భాగస్వామ్యం అని చంద్రబాబు అన్నారు. ఏపీ ప్రజలు తమకు సేవ చేసేందుకు చరిత్రాత్మక ఆదేశంతో ఈ కూటమిని ఆశీర్వదిస్తారని తనకు నమ్మకం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, అభివృద్ధిలో కొత్త శకానికి నాంది పలకాలని కోరుకుంటున్నామన్నారు

రాజోలులో సర్వే చేసి టిక్కెట్ ఇవ్వాలి

ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు

అంబేద్కర్ కోనసీమ,మార్చి12 : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ నేతలు ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి జంపింగ్‌లు జరుగుతూనే ఉన్నాయి. ఇలాగే టీడీపీ నుంచి గొల్లపల్లి సూర్యారావు వైసీపీకి వచ్చారు. ఆయన రాకతో రాజోలు నియోజకవర్గ వైసీపీలో అసంతృప్తి సెగలు రాజుకున్నాయి. టీడీపీ నుంచి వైసీపీలోకి వచ్చిన గొల్లపల్లి సూర్యారావును సిట్టింగ్ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అనుచరులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలో రాపాక అనుచరులు వైసీపీకి గుడ్‌బై చెప్పేస్తున్నారు. మరోవైపు.. రాజోలు నియోజకవర్గం టికెట్‌పై ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజోలు నియోజకవర్గంలో వైసీపీ వరుసగా రెండుసార్లు ఓడిపోయిందని.. ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో మూడోసారి వైసీపీ గెలిచే పరిస్థితి లేదన్నారు. రాజోలు సీటుపై సీఎం జగన్ పునరాలోచించాలని సూచించారు. మళ్ళీ సర్వే నిర్వహించి గెలిచే వారికి టిక్కెట్ కేటాయించాలన్నారు.

'ఎన్నికల్లో గెలవడం మా లక్ష్యం కాదు': ప్రధాని మోదీ

ఎన్నికల్లో గెలవడం కంటే దేశ నిర్మాణమే ప్రధాన లక్ష్యం. ఆ దిశగానే మా ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపడుతోంది. కొంతమంది అనుకుంటున్నట్లు.. ఎన్నికల్లో గెలవడానికి ఇదంతా చేస్తున్నామనేది వాస్తవం కాదని గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన బహిరంగ కార్యక్రమంలో 'నరేంద్ర మోదీ' స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సుమారు రూ.85,000 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు.సభను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడుతూ.. కొందరు ఎన్నికల్లో గెలవడానికి మాత్రమే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారు. మేము మాత్రం దేశాన్ని నిర్మించే లక్ష్యంలో భాగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. గత తరాలు అనుభవించిన బాధలు నేటి యువతకు కలగకుండా చూడటానికి మేము కట్టుబడి ఉన్నామని, ఇది మోదీ హామీ అని ప్రధాని అన్నారు.దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత రైల్వే రంగం తీవ్రంగా నష్టపోయింది. ఎందుకంటే ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు అభివృద్ధి కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఇది జరిగిందని మోదీ ప్రస్తావించారు. నేను నా జీవితాన్ని రైల్వే ట్రాక్‌లపై ప్రారంభించాను, కాబట్టి మన రైల్వేలు ఇంతకు ముందు ఎంత అధ్వాన్నంగా ఉండేవో నాకు తెలుసని ఆయన అన్నారు.రైల్వేల అభివృద్ధికి ప్రభుత్వ నిధులను వినియోగించాలనే లక్ష్యంతో కేంద్ర బడ్జెట్‌లో రైల్వే బడ్జెట్‌ను విలీనం చేయాలని నిర్ణయించినట్లు మోదీ వివరించారు. నేను స్పెషల్ రైల్వే బడ్జెట్‌ను నిలిపివేసాను, దానిని కేంద్ర బడ్జెట్‌లో చేర్చాను, తద్వారా రైల్వే అభివృద్ధికి ప్రభుత్వ డబ్బును ఉపయోగించవచ్చని ఆయన చెప్పారు. రేల్వే అభివృద్ధి చెందుతోంది అని చెప్పడంలో భాగంగానే నేడు అహ్మదాబాద్ నుంచి 10 హైస్పీడ్ వందే భారత్ ట్రైన్లను ప్రారంభించారు.

గీతాంజలి ఘటనపై ముఖ్యమంత్రి విచారం

కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం

అమరావతి,మార్చి12(: తెనాలి మహిళ గీతాంజలి ఘటనపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. గీతాంజలి కుటుంబాన్ని ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గీతాంజలి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆడపిల్లల గౌరవ ప్రతిష్టలకు, మర్యాదలకు భంగం కలిగించే ఏ ఒక్కరినీ కూడా చట్టం వదిలిపెట్టదని సీఎం జగన్ స్పష్టం చేశారు. కాగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల కారణంగా తన కుటుంబానికి ఎంతో మేలు జరిగిందంటూ గీతాంజలి ఇచ్చిన వీడియో ఇంటర్వ్యూపై ప్రతిపక్షాలకు చెందిన సోషల్ మీడియా కార్యకర్తలు అనుచిత వ్యాఖ్యలు పోస్టు చేయడంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడిందంటూ కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సంపాదకీయం

బుధవారం 13-03-2024

ఇటు కూడికలు... అటు తీసివేతలు

సార్వత్రిక ఎన్నికల్లో కత్తులు దూస్తున్న ఎన్డీఏ, ఇండి–కూటముల్లో పరస్పర భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. ఎన్డీఏలో చేరికల పర్వం కొనసాగుతుంటే, ఇండి కూటమి నుంచి ఒక్కొక్కరుగా జారుకుంటున్నారు. బిహార్ సీఎం నితీశ్ కుమార్ విపక్ష కూటమి వీడి ఎన్డీఏలో చేరడం ఆ కూటమికి శరాఘాతంగా మారింది. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ పార్టీకి సీట్లు ఇచ్చే ప్రసక్తే లేదంటూ మమత బెనర్జీ బాంబు పేల్చారు. ఆమ్ ఆద్మీ పార్టీతో ఢిల్లీ సహా ఇతర రాష్ట్రాల్లో పొత్తు కుదిరినా.. పంజాబ్‌లో మాత్రం సాధ్యం కాలేదు. కమ్యూనిస్టులతో కేరళలో వైరం, బయట స్నేహం అన్నట్టుగా కాంగ్రెస్ కలహాల కాపురం సాగిస్తోంది. మొత్తంగా విపక్ష కూటమిలో అనేక లోపాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి ఎజెండా, ప్రధాని అభ్యర్థిని ప్రకటించకపోవడం ప్రతికూలాంశాలు కాగా.. అనైక్యత, పరస్పర అపనమ్మకం కూడా ఆ కూటమిలో చాలా ఎక్కువగా కనిపిస్తోంది. మోదీని గద్దె దించడమే తమ లక్ష్యం అన్నట్టుగా వ్యవహరిస్తోంది తప్ప.. తాము గద్దెనెక్కితే ఏం చేస్తామన్నది ప్రజలకు చెప్పలేకపోతోంది. గత పదేళ్లలో ఎన్డీఏ పాలనలో దేశంలో మౌలిక వసతులతో పాటు వివిధ రంగాల్లో జరిగిన అభివృద్ధి, మెరుగుపడ్డ ఆర్థిక వ్యవస్థ, ప్రపంచ దేశాల్లో పెరిగిన ప్రతిష్ట, పరపతి, చివరి వరుసలో ఉన్న లబ్దిదారుడి వరకు చేరుతున్న సంక్షేమం, ఉచిత రేషన్ సహా అనేకాంశాలు ఆ కూటమికి బలాలుగా మారాయి. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామ మందిర నిర్మాణం వంటి చర్యలతో ఇచ్చిన హామీలను ఎలాగైనా సరే అమలు చేస్తుందన్న నమ్మకాన్ని పెంచాయి. దేశం కోసం కఠిన నిర్ణయాలు తీసుకోగలదు అన్న విశ్వాసాన్ని కల్గించాయి. దీంతో మళ్లీ ఈసారి గెలిచేది బీజేపీయేనన్న భావన దేశవ్యాప్తంగా అనేక రాజకీయ పార్టీల్లో పెరిగింది. అందుకే అన్ని పార్టీల చూపు ఆ వైపే ఉంది.ఐదేళ్ల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ దేశవ్యాప్తంగా సొంతంగానే 303 సీట్లు సాధించింది. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలతో కూడిన భారతదేశ దక్షిణ ప్రాంతంలో మొత్తం 129 సీట్లు ఉన్నాయి. వీటిలో కర్ణాటక, తెలంగాణలో మినహా మరెక్కడా బీజేపీ గత ఎన్నికల్లో ఒక్క సీటు కూడా సాధించలేకపోయింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో అసలు ఖాతాయే తెరవలేదు. ఈ రాష్ట్రాల్లో బీజేపీ సంస్థాగతంగా బలంగా లేకపోవడంతో ఘోర పరాజయం చవిచూడాల్సి వచ్చింది. ఈ ఐదేళ్లలో తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితి కాస్త మెరుగుపడినప్పటికీ.. ఒంటరిగా పోటీ చేసి గెలుపొందే బలం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ పరిస్థితిలో మార్పు లేదు. బిహార్, ఒడిశా వంటి రాష్ట్రాల్లో బీజేపీ బలంగానే ఉన్నప్పటికీ.. వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలుపొందాలంటే సొంత బలం మాత్రమే సరిపోదని కాషాయదళం భావిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఆయా రాష్ట్రాల్లో బలంగా ఉన్న పార్టీలతో పొత్తుల ద్వారా ప్రయోజనం పొందవచ్చని, సొంతంగా కొన్ని సీట్లతో పాటు మిత్రపక్షానికి వచ్చే సీట్లు ఎన్డీఏ కూటమికి అదనపు బలాన్ని ఇస్తాయని కమలనాథులు అంచనా వేస్తున్నారు. అంతేకాదు.. తమ పాతమిత్రులను ప్రత్యర్థి వర్గంలో ఉంచడం వల్ల నష్టమే తప్ప లాభం లేదని కూడా భావిస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో అప్నాదళ్, రాష్ట్రీయ లోక్‌దళ్ వంటి పార్టీలకు కొన్ని సామాజికవర్గాల్లో మద్దతు ఉంది. అయితే కేవలం వారి మద్దతుతోనే ఎన్నికల్లో గెలుపొందడం సాధ్యం కాదు. అందుకే ఆ పార్టీ బీజేపీతో కలిసి నడిస్తే.. ఒకట్రెండు సీట్లు, వాటిని గెలిపించుకుంటే కేంద్ర మంత్రివర్గంలో చోటు లభిస్తోంది. ఈ చిన్న పార్టీని కలుపుకోవడం వల్ల కనీసం 2–3 శాతం ఓట్లు బీజేపీకి కూడా అదనంగా వచ్చి చేరుతున్నాయి. స్వల్ప తేడాతో విజయం తారుమారయ్యే పరిస్థితుల్లో ఒక్క ఓటు కూడా కీలకమే. 2019 సార్వత్రిక ఎన్నికల్లో యూపీలో బీజేపీ స్కోర్ తగ్గడం ఆర్‌ఎల్డీ పాత్ర ఉంది. రాష్ట్రం మొత్తం జనాభాలో జాట్ల సంఖ్య కేవలం 3 శాతమే అయినప్పటికీ.. పశ్చిమ యూపీలోని 6 జిల్లాల్లో వారి జనాభా 10 శాతం వరకు ఉంది. జాట్ల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న పశ్చిమ యూపీలోనే బీజేపీ సీట్లు కోల్పోయింది. అందుకే చిన్న పార్టీలనైనా సరే బీజేపీ కలుపుకుంటూ మందుకు సాగుతోంది. మిషన్ 400 ప్లస్ సాధనలో ఈ పార్టీలతో దోస్తీ అవసరమేనని కమలనాథులు భావించారు.సాధారణం గా ఏ రాజకీయ పార్టీ అయినా ఇతరులతో కలిసి అధికారంలో భాగం పంచుకోవడం కంటే సొంతంగా బలపడి గెలుపొందాలని చూస్తుంది. ఇందుకు భారతీయ జనతా పార్టీ కూడా మినహాయింపు కాదు. ఈ దిశగా ఆ పార్టీ చేసిన ప్రయత్నాలు కొన్ని చోట్ల ఫలించినా.. మరికొన్ని చోట్ల ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. మహారాష్ట్రలో చిరకాల మిత్రపక్షం శివసేనతో కలిసి సాగించిన ప్రయాణంలో ఆ రాష్ట్రంలో ఒకప్పుడు శివసేన పెద్దన్న పాత్ర పోషిస్తే.. ఆ పార్టీ సర్దుబాటు చేసిన సీట్లలో బీజేపీ పోటీ చేసేది. కాలక్రమంలో బీజేపీ సొంతంగా బలపడేకొద్దీ శివసేనతో విభేధాలు పెరిగాయి. అసెంబ్లీ ఎన్నికల్లో చెరిసగం సీట్లలో పోటీ చేసినప్పుడు బీజేపీ ఎక్కువ సీట్లలో గెలుపొంది, శివసేన తక్కువ సీట్లకు పరిమితం కావడంతో ఈ అంతరం మరింత పెరిగింది. చివరకు పొత్తు ధర్మాన్ని కాదని శివసేన ప్రతిపక్షాలతో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, ఆ శివసేన చీల్చి బీజేపీ మళ్లీ ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకోవడం అందరికీ తెలిసిన విషయాలే. ఈ ఘటనల తర్వాత బీజేపీ ఆ రాష్ట్రంలో పెద్దన్న పాత్రకు ఎదిగింది. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో మూడింట రెండొంతుల సీట్లు బీజేపీ పోటీ చేస్తుండగా.. మిగతా స్థానాల్లో శివసేన, ఎన్సీపీ చీలిక వర్గాలు పోటీ చేసేలా సర్దుబాటు ఒప్పందం కుదిరింది. ఈ తరహా పరిస్థితులు మరికొన్ని రాష్ట్రాల్లోనూ చోటుచేసుకున్నాయి. మొత్తంగా వేర్వేరు కారణాలు, వేర్వేరు సాకులతో బీజేపీతో జట్టుకట్టిన పార్టీలు ఒక్కొక్కటిగా దూరమవుతూ వచ్చాయి.

మళ్లీ సొంత గూటికి మాగుంట

ఒంగోలు, మార్చి 12 ఏపీలో ఎన్నికల సమీపిస్తున్నాయి. ఏ క్షణమైనా ఎన్నికల షెడ్యూల్ వెల్లడయ్యే అవకాశం ఉంది. మరోవైపు పొత్తుల అంశం సైతం క్లైమాక్స్ కు చేరుకుంది. దీంతో చేరికలకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఒంగోలు సిట్టింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి టిడిపిలో చేరేందుకు నిర్ణయించారు. ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో పోటీపై సైతం స్పష్టతనిచ్చారు. కొద్ది రోజుల కిందట ఆయన వైసీపీకి రాజీనామా ప్రకటించిన సంగతి తెలిసిందే.గత ఎన్నికల్లో ఎమ్మెల్సీగా ఉన్న మాగుంట శ్రీనివాసుల రెడ్డి టిడిపి నుంచి వైసీపీలోకి చేరారు. జగన్ ఆయనకు ఒంగోలు ఎంపీ సీటు ఇచ్చారు. జగన్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆయన ఎంపీగా గెలిచారు. జగన్ కు అత్యంత ఆత్మీయుడుగా మారారు. గత నాలుగు సంవత్సరాలుగా జగన్ వెన్నంటి నడిచారు. అయితే ఆయన కుమారుడు రాఘవరెడ్డి అనూహ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కాంలో చిక్కుకున్నారు. కొద్దిరోజుల పాటు జైలులో ఉన్నారు. బెయిల్ పై బయటకు వచ్చారు. వచ్చే ఎన్నికల్లో రాఘవరెడ్డి ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయాలని భావించారు. ఇదే విషయం జగన్ కు మాగుంట శ్రీనివాసుల రెడ్డి చెప్పగా? ఆయన సానుకూలంగా స్పందించలేదు. పైగా మాగుంట శ్రీనివాసుల రెడ్డికి భారీగా డబ్బులు డిమాండ్ చేసినట్లు వార్తలు వచ్చాయి. అదే సమయంలో మాగుంట శ్రీనివాసులు రెడ్డి గురించి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి రాయబారం నడిపారు. అయినా వర్కౌట్ కాలేదు. ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేరును జగన్ ప్రకటించారు. దీంతో మాగుంట శ్రీనివాసుల రెడ్డి వైసీపీకి రాజీనామా చేశారు. టిడిపిలో చేరేందుకు నిర్ణయించారు. సరైన వేదిక చూసి టిడిపిలో చేరుతామని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో తన కుమారుడు రాఘవరెడ్డి పోటీ చేస్తారని చెప్పుకొచ్చారు.మాగుంట కుటుంబానిది సుదీర్ఘ రాజకీయ నేపథ్యం. ఎక్కువకాలం ఆ కుటుంబం ఎంపీగా ప్రాతినిధ్యం వహించింది. 2014 ఎన్నికల తర్వాత మాగుంట శ్రీనివాసుల రెడ్డి టిడిపిలో చేరారు. చంద్రబాబు ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. కానీ గత ఎన్నికలకు ముందు మాగుంట శ్రీనివాసుల రెడ్డి వైసీపీలో చేరారు. ఇప్పుడు మరోసారి టిడిపిలోకి వస్తున్నారు. మాగుంట చేరికతో ప్రకాశం జిల్లాలో రాజకీయ సమీకరణలు ఒక్కసారిగా మారిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి.గత ఎన్నికల్లో ప్రకాశం జిల్లా నుంచి టిడిపి తరఫున నలుగురు ఎమ్మెల్యేలు గెలిచారు. జగన్ ప్రభంజనంలో సైతం ఈ జిల్లాలో మెరుగైన ఫలితాలను టిడిపి సాధించింది. ఇప్పుడు మాగుంట చేరికతో దాదాపు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను కూటమి అభ్యర్థులు గెలుచుకుంటారని అంచనాలు ఉన్నాయి. మరోవైపు వైసీపీ వ్యూహాత్మకంగా చిత్తూరు జిల్లాకు చెందిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎంపీగా రంగంలోకి దించింది. అయితే అది మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డికి ఇష్టం లేదు. ఈ తరుణంలో టిడిపి ఎంపీ అభ్యర్థిగా మాగుంట రాఘవరెడ్డి బరిలో దిగే ఛాన్స్ కనిపిస్తోంది. దీంతో ఇక్కడ గట్టి ఫైట్ ఉంటుందన్నది ఒక అంచనా. అయితే మారిన రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వంపై వ్యతిరేకతతో టిడిపికే మొగ్గు కనిపిస్తోంది అన్న విశ్లేషణలు ఉన్నాయి. మరి ఎలాంటి ఫలితం వస్తుందో చూడాలి.

హిందుపురం నుంచి పరిపూర్ణానంద

అనంతపురం, మార్చి 12 త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా వెళ్తున్నాయి. దాంతో ఏపీ నుంచి ఎంపీ అభ్యర్థులపై కసరత్తు జరుగుతోంది. మూడు పార్టీల పొత్తు ఖరారు కాగా, సీట్ల పంపకాలు దాదాపుగా ముగిశాయి. మాజీ సీఎం చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత ఢిల్లీకి వెళ్లి బీజేపీ పెద్దలు, కేంద్ర మంత్రి అమిత్ షాతో చర్చలు జరపడం తెలిసిందే. బీజేపీ ఇదివరకే లోక్ సభ ఎన్నికలకు తొలి విడతలో 195 మంది అభ్యర్థులను ప్రకటించింది. రెండో జాబితా త్వరలోనే విడుదల చేసేందుకు పార్టీ అధిష్టానం అభ్యర్థులను ఖరారు చేసింది. ఏపీ నుంచి బీజేపీ పోటీ చేయనున్న 6 స్థానాల్లో ఒక అభ్యర్థిగా స్వామి పరిపూర్ణానంద పేరును అధిష్టానం ఖరారు చేసిందిటీడీపీ 17 పార్లమెంట్ స్థానాల్లో, బీజేపీ 6 స్థానాల్లో, జనసేన 2 లోక్ సభ స్థానాల్లో పోటీ చేయనున్నాయి. పొత్తులో భాగంగా రాయలసీమ నుంచి హిందూపురం, రాజంపేట పార్లమెంట్ స్థానాల నుంచి బీజేపీ బరిలోకి దిగనుంది. హిందూపురం బీజేపీ అభ్యర్థిగా స్వామి పరిపూర్ణానంద పేరును పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఈ సీటు కోసం పలువురు నేతలు పోటీ పడినప్పటికీ.. ఆర్ఎస్ఎస్ నుంచి బలమైన మద్ధతు ఉండడంతో పరిపూర్ణానంద స్వామి వైపు బీజేపీ మొగ్గు చూపింది. త్వరలోనే దీనిపై అధికారిక విడుదల చేయనున్నారు. తాను ఇక్కడి నుంచి పోటీ చేస్తానని ఇటీవల ఏబీపీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో సైతం స్వామిజీ చెప్పారు. పరిపూర్ణానంద ఆశించినట్లుగా ఆయన ఈ లోక్‌సభ ఎన్నికల బరిలో నిలవనున్నారు. హిందూపురంలో కాషాయ జెండా ఎగురవేయాలని ధీమాగా ఉన్నారు. రాజంపేట పార్లమెంట్ స్థానానికి బీజేపీలో ఇద్దరు సీనియర్ నేతలు పోటీ పడుతున్నారు. వీరిలో ఒకరు ఉమ్మడి ఏపీ మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కాగా, మరొకరు బీజేపీ సీనియర్ నేత, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వై సత్యకుమార్. వీరిద్దరూ తీవ్రస్థాయిలో రాజంపేట సీటు కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. బీజేపీలో సీనియర్ నేతలు, ఆర్ఎస్ఎస్ నుంచి కొంత వరకు సత్యకుమార్‌కు సపోర్ట్ ఉందని చెబుతున్నారు. ఆర్థికంగా బలమైన నేత కావవడంతో గెలుపు అవకాశాలు ఉంటాన్న భావనతో మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరును బీజేపీ అధిష్టానం పరిశీలలిస్తున్నట్టు చెబుతున్నారు. ఈ ఇద్దరు నేతలు తమ తమ స్థాయిల్లో సీటు కోసం ప్రయత్నాలను సాగిస్తున్నారు. ఇప్పటికే వీరిద్దరు నేతలు బీజేపీ కీలక నేతలను కలుస్తూ తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఇద్దరిలో ఎవరికి సీటు కేటాయించినా పోటీ ఆసక్తిగా మారనుంది. చిత్తూరు జిల్లాలో మరీ ముఖ్యంగా పీలేరులో మాజీ సీఎం కిరణ్ కుమార్, ప్రస్తుత వైసీపీ సీనియర్ నేత, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మధ్య ఏళ్ల నుంచి రాజకీయ వైరం ఉంది. వీరిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉంది. ప్రస్తుతం రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు మిథున్‌రెడ్డి ఉన్నారు. రాజకీయంగా ప్రత్యర్థి కుటుంబానికి చెందిన వ్యక్తి ఉండడంతో తనకు అవకాశం ఇవ్వాలని, గెలిచి తన రాజకీయ ప్రత్యర్థిపై ప్రతీకారం తీర్చుకునే అవకాశాన్ని కల్పించాలని కిరణ్‌కుమార్ రెడ్డి కోరుతున్నట్టు చెబుతున్నారు. ఆర్థికంగా బలంగా ఉండడంతోపాటు మాజీ సీఎంగా రాష్ట్రమంతటా కాకుండా స్థానికులకు బాగా తెలిసిన వ్యక్తి కావడంతో కలిసి వస్తుందన్న భావనలో పార్టీ అధిష్టానం ఉంది. అయితే, సత్యకుమార్ పార్టీలోనే ఏళ్ల తరబడి ఉన్న వ్యక్తి కావడం, పార్టీకి లాయల్ కేండిడేట్ కావడంతో పునరాలోచనలో అధిష్టానం పడినట్టు తెలుస్తోంది. మరి వీరిద్దరిలో ఎవరి లాబీయింగ్ గెలుస్తుందో.. వారికే రాజంపేట సీటు లభించే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

బీజేపీతో ఎందుకు విడిపోయారు? ఎందుకు కలిశారు

విజయవాడ, మార్చి 12 రానున్న సార్వత్రిక ఎన్నిలకు రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు సిద్ధమయ్యాయి. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోయే పార్టీలు ఎవరన్న దానిపై స్పష్టత వచ్చింది. మొన్నటి వరకు టీడీపీ, జనసేన కూటమిలో బీజేపీ ఉంటుందా..? ఉండదా..? అన్న అనుమానాలకు తెరదించుతూ మూడు పార్టీలు కలిపి రానున్న ఎన్నికల్లో పోటీ చేయనున్నాయి. దీంతో పొత్తు చర్చలకు దాదాపు ముగింపు పలికినట్టు అయింది. అయితే ఇక్కడే పలు ప్రశ్నలు కూటమి నేతలు వైపు ఉత్పన్నమవుతున్నాయి. 2014 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కూటమిగా పోటీ చేశాయి. ఆ పార్టీ అభ్యర్థులకు జనసేన సపోర్ట్ చేసింది.ఎన్నికలకు ఏడాది సమయం ఉందనగా ఎన్‌డీఏ కూటమి నుంచి తెలుగుదేశం పార్టీ బయటకు వచ్చేసింది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఢిల్లీ వేదికగా నిరసన దీక్ష చేపట్టి మరీ.. ప్రధాని మోదీ భార్య గురించి, కుటుంబం గురంచి ప్రశ్నలు సంధించారు. తిరుపతి పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి అమిత్ షాపై తెలుగుదేశం పార్టీ కార్యాకర్తలు రాళ్లు కూడా రువ్వారు. పవన్ కళ్యాణ్ కూడా కేంద్ర పెద్దలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పాచిపోయిన లడ్డూలు ఇచ్చారంటూ ఆరోపణలు ఇచ్చారు. గత ఎన్నికల సమయంలో నచ్చని, రాష్ట్రానికి ఏమీ చేయని బీజేపీ నేతల చేయి పట్టుకుని.. వచ్చే ఎన్నికల్లో నడిచేందుకు సిద్ధం కావడం పట్ల అనేక ప్రశ్నలు సాధారణ ప్రజలు నుంచే కాకుండా ఓటర్ల నుంచి ఉత్పన్నమవుతున్నాయి. గతంలో రాష్ట్రానికి బీజేపీ అన్యాయం చేస్తోందంటూ.. బయటకు వచ్చిన తెలుగుదేశం పార్టీ ఇప్పుడు ఏం చేసిందని ఆ పార్టీతో కలిసి వెళుతున్నారన్న ప్రశ్నలు వస్తున్నాయి..గత సార్వత్రిక ఎన్నికలకు ముందు వరకు బీజేపీతో పయనించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్.. ఎన్నికలకు ముందు దూరమయ్యారు. ఈ సమయంలో బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పాచిపోయిన లడ్డూలు ఇచ్చారంటూ పవన్ బీజేపీపై దుర్భాషలాడారు. చంద్రబాబు అయితే దీక్షలు పెట్టి మరీ రాష్ట్రానికి బీజేపీ అన్యాయం చేసిందంటూ ఆరోపించారు. ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదని, పోలవరానికి నిధులు రాకుండా చేశారని, లోటు బడ్జెట్ పూడ్చలేదని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, అభివృద్ధికి నిధులు కేటాయించలేదని, విభజన హామీల అమలులో కేంద్రం పూర్తిగా రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేసిందంటూ చంద్రబాబు బీజేపీపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్ర మంత్రివర్గంలో ఉన్న టీడీపీ చెందిన మంత్రులు కూడా కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ రాజీనామాలు చేశారు. దేశాన్ని పాలించే హక్కు బీజేపీ నేతలకు లేదంటూ తీవ్ర స్థాయిలో చంద్రబాబు వ్యాఖ్యానించారు. గతంలో తీవ్రంగా విభేదించిన బీజేపీతో ఇప్పుడు ఏరికోరి మరీ పొత్తు పెట్టుకోవడంపైనా అనేక విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రానికి గతంలో అన్యాయం చేసిన బీజేపీతో ఇప్పుడు చంద్రబాబు ఎలా పొత్తు పెట్టుకుంటున్నారంటూ పలువరు ప్రశ్నిస్తున్నారు. విభజన తరువాత బీజేపీ గడిచిన పదేళ్లలో ఏ హామీలను నెరవేర్చిందని, భవిష్యత్‌లో ఏం చేస్తారన్న హామీ చంద్రబాబు మళ్లీ కలిశారన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వే జోన్, రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం పూర్తి వంటి అంశాలను కేంద్రం గాలికి వదిలేసిందని, అటువంటి బీజేపీతో పొత్తుపెట్టుకోవడం ద్వారా సాధారణ ఓటర్లను ఎలా ఆకట్టుకుంటారన్న ప్రశ్నలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. గతంలో చంద్రబాబు బీజేపీపై చేసిన విమర్శలను ఇప్పుడు అధికార వైసీపీ కూడా చంద్రబాబును ప్రశ్నిస్తోంది. బీజేపీతో ఎందుకు పొత్తు పెట్టుకున్నారో చెప్పాలంటూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల కూడా ప్రశ్నించారు. ఈ క్రమంలో సాధారణ ఓటర్ల ఆలోచన ఎలా ఉంటుందన్న దానిపైనా ఆసక్తి నెలకొంది. రాష్ట్రానికి బీజేపీ గడిచిన పదేళ్లుగా అన్యాయం చేసిందన్న భావన ఎక్కువ మందిలో ఉంది. ఈ నేపథ్యంలో కూటమికి అటువంటి వారి ఓట్లు ఎలా ట్రాన్స్‌ఫర్ అవుతాయన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు.. పొత్తు ధర్మం ప్రకారం ఓట్లు వేస్తారు సరే. కానీ, ఏ పార్టీకి సంబంధం లేని, రాష్ట్రంలో జరిగే అభివృద్ధి, సంక్షేమం, కేంద్రం అందించే సహకారం వంటి అంశాలను మాత్రమే చూసి ఓట్లేసే ఎంతో మంది ఇప్పుడు కూటమికి ఏం చూసి ఓట్లేస్తారన్న ప్రశ్నలు కొన్ని వర్గాలు నుంచి, రాజకీయ విశ్లేషకులు నుంచి వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో భారీ ఎత్తున ప్రధాని మోదీతో సభను నిర్వహించడం ద్వారా అనేక హామీలను ఇచ్చేందుకు కూటమి నేతలు సిద్ధమవుతున్నారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయనప్పుడు.. ఇప్పుడు ఇచ్చే హామీలను ఎంత వరకు అమలు చేస్తారన్న భావన ప్రజల్లో ఉండే అవకాశముందని చెబుతున్నారు. చూడాలి మరి బీజేపీ, టీడీపీ, జనసేన కూటమికి ప్రజల నుంచి ఏ స్థాయిలో ఆదరణ ఉంటోందో.



175 నియోజకవర్గాల్లో పవన్ ప్రచారం

విజయవాడ, మార్చి 12 ,:జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన వెంటనే ఆయన ప్రచారంలో పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. మొత్తం 175 నియోజకవర్గాలనూ ఆయన చుట్టిరానున్నారు. ఒకేరోజు 3,4 నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించేందుకు ఆయన హెలీకాప్టర్ వినియోగించనున్నారు. ఈమేరకు అధికారుల నుంచి ముందస్తు అనుమతులు సైతం తీసుకున్నారు. ఇప్పటికే మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌లో సైతం ట్రయల్ రన్ నిర్వహించారు. జనసేన ప్రణాళికలు సిద్ధం తెలుగుదేశం, జనసేన, బీజేపీ మధ్య పొత్తు కుదరింది. ఢిల్లీలో అమిత్‌షా సమక్షంలో చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ జరిపిన చర్చల్లో సీట్ల సర్దుబాటు సైతం తేలిపోవడంతో నేతలు ప్రచారంపై ముమ్మరంగా దృష్టిసారించనున్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన వెంటనే పవన్ కల్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించేలా జనసేన ప్రణాళికలు సిద్ధం చేసింది. జనసేన పోటీచేసే అభ్యర్థుల తరపునతోపాటు కూటమి తరపున పోటీ చేసే తెలుగుదేశం, బీజేపీ అభ్యర్థుల తరఫున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ రెండు నెలలపాటు ఆయన జనంలోనే ఉండే? ప్రచార ఏర్పాట్లు చేస్తున్నారు. ఒకేరోజు రెండు, మూడు నియోజకవర్గాల్లో ఆయన పర్యటించేలా ప్రణాళికలు రూపొందుతున్నాయి. దీనికోసం ఆయన హెలీకాప్టర్ వినియోగించనున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఒకచోటకు హెలీకాప్టర్‌లో వెళ్లనున్న జనసేనాని... అక్కడి నుంచి మిగిలిన ప్రాంతాలకు వారాహి బస్సులో వెళ్లి అభ్యర్థుల తరపున ప్రచారం చేయనున్నారు. రోడ్‌షోలు, ర్యాలీలు, బహిరంగ సభల్లో పవన్ ప్రసగించనున్నారు. కూటమి అభ్యర్థుల గెలుపుకోసం విస్తృతంగా జనంలోకి వెళ్లనున్నట్లు జనసేన నేతలు తెలిపారు. పవన్ పర్యటనకు వీలుగా ఇప్పటికే జనసేన కార్యాలయం ఆవరణలో హెలీప్యాడ్ సైతం సిద్ధం చేశారు. ఆయా నియోజకవర్గాల్లోనూ తెలుగుదేశం నేతలతో సమన్వయం చేసుకుంటూ కొత్త హెలీప్యాడ్‌లు సైతం నిర్మిస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని హెలీకాప్టర్ ప్రయాణాలకు, హెలీప్యాడ్‌ల నిర్మాణానికి ముందుగానే అధికారుల అనుమతి తీసుకుంటున్నారు. గతంలోనూ ఆయన భీమవరం పర్యటనకు బయలుదేరగా....అనుమతి లేదంటూ అధికారులు అడ్డుకోవడంతో పవన్ పర్యటన అర్థాంతరంగా రద్దు చేసుకున్నారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందుగానే అన్ని రకాల అనుమతులు తీసుకోనున్నారు. చంద్రబాబుతో కలిసి ఉమ్మడి సభల్లో పాల్గొననున్న పవన్ కల్యాణ్ మిగిలిన రోజుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఎన్నికలు ముగిసే వరకు ఆయన షూటింగ్ లు సైతం రద్దు చేసుకున్నారు. ఇక ఈసారి లోక్ సభ ఎన్నికల బరిలో దిగనున్న పవన్ కల్యాణ్...కాకినాడ నుంచి పోటీ చేయనున్నట్లు సమాచారం.అందుకు అనుగుణంగానే కాకినాడ లోక్‌సభ పరిధిలోనే పవన్ కల్యాణ్ విస్తృతంగా పర్యటించేలా ఏర్పాట్లు సాగుతున్నాయి.ఇప్పటికే రాష్టవ్యాప్తంగా 25 ప్రచార రథాలు పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఒక్కో వాహనంలో ముగ్గురు ప్రచారసారథులు అన్ని నియోజవర్గాల్లో పర్యటించనున్నారు. జనసేన సిద్ధాంతాలు, పవన్ ప్రసంగాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. వాహనాలపై పార్టీ జెండా, గాజుగ్లాసు గుర్తులను ముద్రించిన కార్లు ఆయా నియోజవర్గాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. తెలుగుదేశం అభ్యర్థులు ఉన్నచోట జనసేన ప్రచార రథాలు ప్రచారం నిర్వహిస్తున్నాయి.

రంజుగా రంపచోడవరం

రాజమండ్రి, మార్చి 12 తూర్పు గోదావరి జిల్లాలోని ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గం రంపచోడవరం. ఇప్పటి వరకు ఈ నియోజకవర్గంలో 13సార్లు ఎన్నికలు జరిగాయి. ఐదుసార్లు కాంగ్రెస్, ఆరుసార్లు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించగా, గడిచిన రెండు ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు ఇక్కడ విజయాన్ని దక్కించుకున్నారు. ఈ నియోజకవర్గంలో 2,25,007 మంది ఓటర్లు ఉండగా, పురుష ఓటర్లు 1,11,274 మంది ఉన్నారు. మహిళా ఓటర్లు 1,13,721 మంది ఉన్నారు. మహిళా ఓటర్లు అధికంగా ఉండి గెలుపును ప్రభావితం చేయనున్నారు.ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే తెలుగుదేశం పార్టీకి ఎక్కువ సార్లు ఇక్కడ విజయాలను దక్కించుకుంది. ఈ నియోజకవర్గంలో తొలిసారి 1962లో ఎన్నికలు జరిగాయి. తొలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన చోడి మల్లిఖార్జున విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి స్వతంత్ర పార్టీ నుంచి పోటీ చేసిన కె రామిరెడ్డి విజయాన్ని దక్కించుకున్నారు. 410 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1967లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన చోడి మల్లిఖార్జున మరోసారి విజయాన్ని దక్కించుకున్నారు. స్వతంత్ర పార్టీ నుంచి పోటీ చేసిన కారం బాపన్న దొరపై 3,330 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1972లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన టి రత్నబాయి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన జి ప్రకాశరావుపై 8837 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1978లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన గొర్రెల ప్రకాశరావు ఇక్కడ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి జనతా పార్టీ నుంచి పోటీ చేసిన టి రత్నాబాయిపై 14,194 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1983లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన చిన్నం జోగారావు ఇక్కడ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన గొర్రెల ప్రకాశరావుపై 5293 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1985లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన చిన్నం జోగారావు మరోసారి విజయాన్ని దక్కించుకున్నారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన గొర్రెల ప్రకాశరావుపై 9690 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1989లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన ఎస్ వెంకటేశ్వరరావు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన టి రత్నాబాయిపై 2866 ఓట్ల తేడాతో గెలుపొందారు.1994లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన ఎస్ వెంకటేశ్వరరావు విజయాన్ని దక్కించుకున్నారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన కారం సావిత్రిపై 8007 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2004లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసిన చిన్నంబాబూ రమేష్ విజయాన్ని దక్కించుకున్నారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన పి వెంకటరమణారెడ్డిపై 6673 ఓట్ల తేడాతో గెలుపొందారు.

కలకలం రేపుతున్న గీతాంజలి ఆత్మహత్య

గుంటూరు, మార్చి 12, తెనాలిలో గీతాంజలి అనే మహిళ ఆత్మహత్య చేసుకోవడం రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపుతోంది. గీతాంజలి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం అని వైసీపీ నేతలు అంటున్నారు. ఇటీవల గీతాంజలి తనకు జగనన్న కాలనీలో ఇళ్లు మంజూరు కావడం పట్ల, అమ్మఒడి పథకం ద్వారా లబ్ధి పొందడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది. కానీ ఆ విషయం వైరల్ కావడంతో.. భరించలేని టీడీపీ, జనసేన పార్టీ శ్రేణులు ఆమెను కాకుల్లా పొడిచి ఆమెను సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశాయని ఆరోపించారు. సోషల్ మీడియాలో ట్రోల్స్, వేధింపులు భరించలేక చివరికి ఆమె ఆత్మహత్య చేసుకునేలా చేశారంటూ మండిపడ్డారు. గీతాంజలి ఆత్మహత్యకు కారకులైన వారిపై చట్టం కఠిన చర్యలు తీసుకుంటుందని, ఆమె కుటుంబానికి అన్ని విధాలా వైసీపీ అండగా నిలుస్తుందన్నారు. ఆ మహిళ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వైసీపీ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది.గీతాంజలి కుటుంబాన్ని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పరామర్శించారు. జగన్ ప్రభుత్వం నుంచి పథకాలు వచ్చాయి అని మీడియాతో సంతోషంగా చెప్పినందుకు అమాయకురాలిని టీడీపీ , జనసేన సోషల్ మీడియా ద్వారా దారుణంగా ట్రోల్ చేసి ఆత్మహత్య చేసుకునేలా చేశాయని ఆరోపించారు. టీడీపీ, జనసేన సోషల్ మీడియా కార్యకర్తలు చేసిన మానసిక దాడి అత్యంత బాధాకరం అన్నారు. గీతాంజలి కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున అన్ని విధాల ఆదుకుంటాం. బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. గీతాంజలి ఆత్మహత్యపై టీడీపీ స్పందించింది. సీఎం వైఎస్ జగన్ సిద్ధం సభ అట్టర్ ఫ్లాప్ కావడంతో, జనం దృష్టిని మరల్చడానికి వైసీపీ పేటీఎం బ్యాచ్ మరో ఫేక్ ప్రచారానికి దిగిందన్నారు. అప్పటికప్పుడు లోకేష్ పేరు మీద ఫేక్ పోస్టులు సృష్టించి దుష్ప్రచారం చేస్తున్నారని.. రాష్ట్ర ప్రజలు ఇలాంటి ఫేక్ ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండండాలని ఎక్స్‌లో టీడీపీ పోస్ట్ చేసింది. టీడీపీ సోషల్ మీడియా దెబ్బకు గీతాంజలి అనే పేటీఎం మహిళ చనిపోయింది. ఇంకోసారి జగన్ ను పొగిడితే ఎలా ఉంటుందో చెప్పడానికి ఇదే ఉదాహరణ. ఇళ్ల పట్టా ఇస్తే మడిచి పెట్టుకోండి. అంతేగానీ మైకు ముందుకొచ్చి అరవకండి. తెలుగుదేశం, జనసేన సోషల్ మీడియా సైన్యం తెగిస్తే మీరు తట్టుకొని నిలబడలేరు' అని నారా లోకేష్ పేరిట తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్ట్ వైరల్ అయింది. కానీ అది ఫేక్ పోస్ట్ అని, లోకేష్ ట్విట్టర్ అకౌంట్ కాదని అని టీడీపీ క్లారిటీ ఇచ్చింది.

144+ 17, 21+2, 10+6

ఇవీ మూడు పార్టీల లెక్కలు

విజయవాడ, మార్చి12, తొలి భేటిలోనే సీట్ల సర్దుబాటుపై స్పష్టత వచ్చింది. టీడీపీ 144 అసెంబ్లీ స్థానాలు, 17 ఎంపీ స్థానాలకు పోటీ చేయనుండగా, బీజేపీ - జనసేనకు కలిపి 31 అసెంబ్లీ సీట్లు, 8 లోకసభ స్థానాల్లో బరిలోకి దిగానున్నాయి. ఇందులో జనాసేన 21 అసెంబ్లీ స్థానాలకు పరిమితం కాగా, బీజేపీ 10 స్థానాల్లో పోటీ చేయనుంది. టీడీపీ 17 ఎంపీ స్థానాల్లో, బీజేపీ 6, జనసేన 2 లోక్ సభ స్థానాల్లో పోటీ చేస్తుంది. కీలకమైన తొలి భేటీలో టీడీపీ ఒక్క సీటు, జనసేన మూడు సీట్లు ఇవ్వడంతో బీజేపీకి మరో 4 అసెంబ్లీ స్థానాలు పెరిగాయి. మంగళవారం అభ్యర్థులు, సీట్లపై మరోసారి సమావేశం కానున్నారు.ప్రధాని మోదీ నాయకత్వంలో లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నట్లు కూటమి పార్టీలు సంయుక్త ప్రకటన చేశాయి. ఏపీ అభివృద్ధి, ప్రజల స్థితి గతులు మెరుగు పరిచేందుకు మూడు పార్టీలు కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నాయి. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని, ఎన్డీఏ భాగస్వాములుగా ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని ఓ ప్రకటనలో తెలిపారు. తమ కూటమిని ఆశీర్వదించాలని ఏపీ ప్రజలను చంద్రబాబు కోరారు. బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల అభ్యర్థులకు ఓట్లు వేసి తమను గెలిపించి, ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఉండవల్లిలోని టీడీపీ అధినేత చంద్రబాబు నివాసంలో కూటమి పార్టీల సమావేశం సోమవారం రాత్రి ముగిసింది. మధ్యాహ్నం నుంచి దాదాపు 8 గంటలపాటు టీడీపీ, జనసేన, బీజేపీ నేతల మధ్య సీట్ల సర్దుబాటు, కూటమి వ్యూహాలపై సమావేశం కొనసాగింది. కూటమి సమావేశం ముగిసిన అనంతరం కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షేకావత్, బీజేపీ జాతీయ నేత జయంత్ పాండాలు నోవాటెల్ హోటల్ కు వెళ్లిపోయారు. భేటీలో పాల్గొన్న ఇతర టీడీపీ, బీజేపీ నేతలు చంద్రబాబు నివాసం నుంచి వెళ్లిపోయారు. ఆ తరువాత కూడా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సీట్ల సర్దుబాటుపై ఏం జరిగిందని కాసేపు చర్చించినట్లు సమాచారం. మరోవైపు షేకావత్, పాండాలు బీజేపీ అధిష్టానానికి భేటీ సారాంశాన్ని వివరించనున్నారు. ఈ భేటీకి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి గైర్హాజరయ్యారు. అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా తాము కట్టుబడి ఉంటామని వేరే కార్యక్రమంలో మాట్లాడుతూ ఆమె స్పష్టం చేశారు.

ఇసుక తవ్వకాలతో రైతులకు నష్టం

పెద్దపల్లి,మానేరు పరివాహక, ఉప నదులు, హుస్సేన్ మియా వాగు, చలి వాగు ప్రాంతాల్లో ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలతో రైతులకు నష్టం వాటిల్లుతోందని ముత్తారం మండల కేంద్రానికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నాగినేని జగదీశ్వర్ రావు అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిత్యం వందలాది

లారీల్లో ఇసుక తరలించడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి యాసంగి పంటలు ఎండిపో తున్నాయి తెలిపారు. వేబిల్లులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అక్రమ ఇసుక రవాణాపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను అధికారులు పాటించడంలేదని వాపోయారు. ఇసుక తోడడం వల్ల నీరు లేక బోర్లు ఎండి రైతుల పంటలు చేతికి రాకుండా పోయే ప్రమాదం ఉత్పన్నమయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు ఇసుక తవ్వకాలు నిలిపి వేయాలని, పంటలు ఎండిన రైతులకు పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బోడ అరవింద్, నీరటి రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

ముందే నెగ్గిన బీజేపీ

విజయవాడ, మార్చి 12 ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు ముందే బీజేపీ రాజకీయంగా నెగ్గింది. టీడీపీ-జనసేనతో కలిసి కూటమిగా జట్టు కట్టడంలో బీజేపీ పై చేయి సాధించింది. బీజేపీతో జట్టు కట్టడానికి టీడీపీ-జనసేనలు చివరి నిమషం వరకు వేచి చూసేలా చేయడంలో ఆ పార్టీ నైతికంగా విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సొంతంగా ఎదగాలని గత కొన్నేళ్లగా ప్రయత్నిస్తున్న బీజేపీ ఎన్నికల వేళ అనూహ్యంగా మళ్లీ పాత మిత్రులతో జట్టు కట్టింది. 2014 ఎన్నికల్లో ఏ పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసిందో అదే పార్టీలతో పదేళ్ల తర్వాత మళ్లీ కలిసి పోటీ చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో బీజేపీ చివరి నిమిషం వరకు రాజకీయంగా పైచేయి ప్రదర్శిస్తూనే వచ్చింది.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో బీజేపీ ఃఏఖ బలం ఎంత అంటే, పొరుగున ఉన్న తెలంగాణతో పోలిస్తే తక్కువే అన్నది మాత్రం నిర్వివాదంశం. ఏపీలో బీజేపీకి సైద్ధాంతికంగా బలమైన మద్దతుదారులు ఉన్నా, రాజకీయాల్లో సొంతంగా అభ్యర్థులను గెలిపించుకునే స్థాయిలో మాత్రం లేదు. అందుకే కనీసం కార్పొరేటర్లుగా కూడా బీజేపీ అభ్యర్థులు పోటీ చేసి గెలిచే పరిస్థితులు లేవనే విమర్శ ఎదుర్కోవాల్సి వచ్చేది.బీజేపీ ఆవిర్భావం నుంచి నలభై ఏళ్లలో దేశంలో 2 పార్లమెంటు స్థానాల నుంచి సొంతంగా దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థాయికి ఎదిగినా ఏపీలో మాత్రం ఆ పార్టీ ఎందుకు ఎదగలేక పోయిందనే చర్చ పలు మార్లు చర్చకు వచ్చింది.ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ఃఆఖ పార్టీ నీడలో ఉండిపోవడం వల్లే ఏపీలో బీజేపీ ఎదగలేదనే విమర్శ ఉంది. 2018లో బీజేపీతో టీడీపీ తెగదెంపులు చేసుకున్నా తర్వాత మళ్లీ ఆ పార్టీతో జట్టు కట్టేది లేదని బీజేపీ ప్రకటించింది. అయితే అనూహ్యంగా 2024 నాటికి ఆ రెండు పార్టీలు మళ్లీ జట్టు కట్టాయి.2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు 117 స్థానాల్లో పోటీ చేశారు. పోటీ చేసిన ప్రతిచోట డిపాజిట్లు కోల్పోయారు. రాష్ట్రంలో పోలైన ఓట్లలో బీజేపీకి కేవలం 0.85శాతం ఓట్లు మాత్రమే దక్కాయి. 2019లో వామపక్షాలతో కలిసి పోటీ చేసిన జనసేనకు 7శాతం లోపు ఓట్లు వచ్చాయి.ఏపీల సొంతంగా ఎదగడానికి ఐదేళ్లలో బీజేపీ రకరకాల ప్రయత్నాలు చేసింది. ఏపీలో కమ్మ సామాజిక వర్గం టీడీపీకి, రెడ్లు వైసీపీ వైపు ఉండటంతో మూడో బలమైన సామాజిక వర్గం కాపుల్ని ఆకర్షించేందుకు వారికి రాష్ట్ర బాధ్యతలు అప్పగించింది. మొదట కన్నా లక్ష్మీనారాయణ, తర్వాత సోము వీర్రాజులకు బాధ్యతలు అప్పగించారు. ఐదేళ్ల తర్వాత అనూహ్యంగా దగ్గుబాటి పురందేశ్వరికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు.ఏపీ బీజేపీలో సిద్దాంతపరంగా ఆర్ఎస్ఎస్ అనుకూల బీజేపీ వర్గంతో పాటు టీడీపీ అనుకూల వర్గం ఒకటి, వైసీపీ అనుకూల వర్గం ఇంకోటి ఉన్నాయి. ఈ క్రమంలో 2024 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తే మళ్లీ 2019 ఫలితాలు పునరావృతం అవుతాయనే అవగాహన కూడా బీజేపీ పెద్దలకు ఉంది.అదే సమయంలో టీడీపీతో జత కలిసే విషయంలో కూడా బీజేపీ నేతల్లో బిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఏపీలో అధికారంలో ఉన్న వైఎస్సార్సీపీ ఎన్డీఏలో మిత్రపక్షంగా లేకున్నా మోదీ మాట జవదాటని పార్టీగా నమ్మకాన్ని సంపాదించుకున్నారు. ఇప్పుడు ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమితో కలిసి పోటీ చేయడం ద్వారా బీజేపీ వీలైనన్ని పార్లమెంటు స్థానాలలను దక్కించుకోవాలని భావిస్తోంది.దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బీజేపీ ప్రాతినిథ్యం ఉండాలనే లక్ష్యంతోనే టీడీపీ-జనసేనకూటమితో కలిసి ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమైంది. గెలుపొటములు, సీట్ల సంఖ్యతో సంబంధం లేకుండా ఏపీలో గెలిచే స్థానాలన్నీ తమకే దక్కుతాయనే అంచనాతో బీజేపీ ఉంది. ఆంధ్రప్రదేశ్ నుంచి బీజేపీ సొంతంగా గెలిచే స్థానాలతో పాటు మిగిలిన పార్టీలు గెలిచే స్థానాలు కూడా తమ చెప్పు చేతల్లోనే ఉంటాయనే అంచనా బీజేపీకి ఉంది.ఎన్డీఏ కూటమిలోకి టీడీపీ మళ్లీ చేరినా బీజేపీకి ఉన్న బలం నేపథ్యంలో మునుపటి వైభవం టీడీపీకి దక్కడం సందేహమే అవుతుంది. ఐదేళ్లలో ఏపీలో సొంతంగా ఎదగాలనుకున్న బీజేపీ పెద్దల ఆశలు ఏదో రూపంలో నెరవేరినట్టేనని బీజేపీ నేతలు చెబుతున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఏమవుతుందో కూడా చెప్పలేమని, ఏదొక పార్టీ బీజేపీలో అస్తిత్వాన్ని వెదుక్కోవాల్సిన పరిస్థితి కూడా రావొచ్చని ఓ బీజేపీ సీనియర్ నాయకుడు అభిప్రాయపడ్డారు.

ముసుగు తీసేసిన ముద్రగడ...



కాకినాడ, మార్చి 12 ముద్రగడ ఎట్టకేలకు ముసుగు తీశారు. కాపు ఉద్యమ నాయకుడి నుంచి రాజకీయ నేతగా అవతారం ఎత్తనున్నారు. సుదీర్ఘకాలం రాజకీయ నేతగా, ప్రజా ప్రతినిధిగా వ్యవహరించిన ఆయన.. కాపు రిజర్వేషన్ ఉద్యమాన్ని అందుకున్నారు. 2009 తర్వాత ఏ పార్టీతో సంబంధం లేకుండా గడిపారు. 2014 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత కాపు ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లగలిగారు. అయితే కాపులపై అభిమానం కంటే చంద్రబాబుపై ఉన్న కసితోనే ఆయన ఆ పని చేశారన్న విమర్శ ఉంది. గత ఎన్నికలకు ముందు నుంచే జగన్ కోసం పని చేస్తున్నారన్న ఆరోపణ ముద్రగడపై ఉంది. ఇప్పుడు అదే పార్టీలోకి ముద్రగడ వెళ్తుండడం విశేషం. ఈనెల 14న వైసీపీలో చేరికకు ముహూర్తం నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆయన అభిమానులకు లేఖ రాశారు. తనతో ప్రయాణం చేయాలని కోరారు.వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ముద్రగడ ఆ పార్టీలో చేరతారని ప్రచారం జరిగింది. చాలాసార్లు వైసీపీ నేతలు నేరుగా కిర్లంపూడి లోని ఆయన ఇంటికి వెళ్లి చర్చలు జరిపారు. అటు వైసిపి పట్ల ముద్రగడ అనుకూలంగా వ్యవహరిస్తూ వచ్చారు. అయితే తన కుమారుడి రాజకీయ భవిష్యత్తు కోసమే వైసీపీలో చేరతారని ప్రచారం జరిగింది. ఇటువంటి తరుణంలో వైసిపి అభ్యర్థుల జాబితాలను ప్రకటిస్తూ వస్తోంది. కానీ ఎక్కడా ముద్రగడ కుటుంబ సభ్యుల పేర్లు కనిపించలేదు. దీంతో ముద్రగడ మనస్థాపానికి గురయ్యారని ప్రచారం జరిగింది. అదే సమయంలో జనసేన నేతలు ముద్రగడకు టచ్లోకి వెళ్లారు. పవన్ వచ్చి నేరుగా ముద్రగడతో చర్చలు జరుపుతారని చెప్పుకొచ్చారు. కానీ పవన్ మాత్రం ముద్రగడను కలవలేదు. దీంతో మనస్థాపానికి గురైన ముద్రగడ వైసీపీలో చేరిపోవాలని డిసైడ్ అయ్యారు. అయితే తనకు కానీ, తన కుమారుడికి కానీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చే పరిస్థితి కనిపించకపోయినా.. ముద్రగడ వైసీపీలో చేరుతుండడం విశేషం.అయితే ఎటువంటి గత్యంతరం లేని పరిస్థితుల్లోనే ముద్రగడ వైసీపీ వైపు వెళ్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఉభయగోదావరి జిల్లాల్లోటిడిపి,జనసేన కూటమి బలంగా ఉంది. అందుకే జనసేన వైపు వెళ్లి కుమార్ రెడ్డికి టికెట్ ఇప్పించుకోవాలని ముద్రగడ భావించినట్లు తెలుస్తోంది. వైసీపీకి ఎన్నో విధాలుగా లబ్ధి చేకూర్చినా టిక్కెట్ విషయంలో తనకు భరోసా ఇవ్వకపోవడంతో ముద్రగడ ఒకరకమైన బాధతో కనిపించారు. అదే సమయంలో జనసేన లోకి వెళ్లాలని చూశారు. కానీ పవన్ నుంచి అంతగా సానుకూలత రాలేదు. దీని వెనుక చంద్రబాబు హస్తం ఉందని అనుమానించారు. అందుకే వైసిపి వైపు వెళ్లిపోవాలని డిసైడ్ అయ్యారు. అయితే ఇప్పటివరకు వైసీపీ ప్రయోజనాల కోసం పనిచేశారు అన్న విమర్శ ఉంది. ఈ నేపథ్యంలోనే ఆయన అభిమానులకు నేరుగా లేఖ రాశారు.ముద్రగడ రాసిన లేఖ వివరాలు ఇలా ఉన్నాయి. 'ఈమధ్య జరుగుతున్న రాజకీయ పరిణామాల గురించి మీడియా ద్వారా మీకందరికీ తెలుసు అనుకుంటున్నాను.సీఎం జగన్ పిలుపుమేరకు వైసీపీలోకి వెళ్లాలని భావించి.. మీ ఆశీస్సులతో నిర్ణయం తీసుకున్నాను. మరోసారి ముఖ్యమంత్రి పీఠం మీద వైయస్ జగన్ కూర్చోబెట్టడానికి ఎలాంటి కోరికలు లేకుండా పని చేస్తాను. పేదలకు మరెన్నో సంక్షేమ పథకాలు.. అభివృద్ధిని సీఎం జగన్ తో చేయించాలని ఆశతో ఉన్నాను. మీ బిడ్డ అయిన నేను ఎప్పుడు తప్పు చేయలేదు. చేయను కూడా. ఈనెల 14న కిర్లంపూడి నుంచి తాడేపల్లి కి బయలుదేరుతున్నాను. మీ అవకాశాన్ని బట్టి నా ప్రయాణంలో మీరు పాలుపంచుకొని తాడేపల్లి కి రావాలని కోరుతూ ' మీ ముద్రగడ అంటూ లేక ముగించారు.అయితే బే షరతుగా వైసీపీలో చేరుతున్నట్లు ముద్రగడ ప్రకటించడం విశేషం. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ అధికారం చేపట్టిన తరువాతనే.. వారు ఏ పదవి ఇచ్చినా తీసుకోవడానికి సుముఖంగా ఉన్నానని ముద్రగడ చెప్పడం విశేషం. అయితే గతంలో ముద్రగడ కుమారుడు కీలక ప్రకటన చేశారు. జనసేన, టిడిపి.. ఈ రెండింటిలో ఏదో ఒక పార్టీలో చేరుతాం తప్పించి.. వైసీపీలో చేరే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. అయితే ఇప్పుడు అదే కుటుంబం యూ టర్న్ తీసుకుని వైసీపీలోకి వెళుతుండడం విశేషం. ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వకపోయినా.. రాజ్యసభ సీటు ఆఫర్ చేసినందుకే ముద్రగడ వైసీపీ వైపు వెళ్లినట్లు తెలుస్తోంది. మొత్తానికైతేసుదీర్ఘ విరామం తర్వాత ముద్రగడ రాజకీయ నేతగా అవతరించనున్నారు.

సీఏఏ అమలుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్

వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలుకు మోదీ ప్రభుత్వం సోమవారం నోటిఫికేషన్ జారీచేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రం సీఏఏ నోటిఫికేషన్ జారీ చేయడంపై విపక్షాలు భగ్గుమంటున్నాయి. ప్రతిపక్ష కాంగ్రెస్ సహా తృణమూల్, సీపీఐ, ఆప్, సమాజ్‌వాదీ, డీఎంకే తదితర పార్టీలు ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నాయి.ఈ నేపథ్యంలో తాజాగా ఈ చట్టం అమలుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలైంది. ఈ వివాదాస్పద చట్టాన్ని అమలు చేయకుండా స్టే విధించాలని కోరుతూ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. సీఏఏ వల్ల నిర్దిష్ట మతాలకు మాత్రమే పౌరసత్వం దక్కుతుందని, ఈ చట్టం ప్రాథమికంగా రాజ్యాంగ విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొంది.లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొన్నది. నాలుగేండ్ల కిందట ఆమోదం పొందిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం-2019 (సీఏఏ)ను తాజాగా అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హులైన వారు భారత పౌరసత్వం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, దీని కోసం వెబ్ పోర్టల్‌ను కూడా సిద్ధం చేసినట్టు హోంమంత్రిత్వ శాఖకు చెందిన ప్రతినిధి ఒకరు తెలిపారు. విపక్షాల తీవ్ర నిరసనల మధ్య 2019 డిసెంబర్ 11న సీఏఏ బిల్లు-2019 పార్లమెంటు ఆమోదం పొందిన విషయం తెలిసిందే.

సీట్ల పంపకం త్వరగా తేల్చండి : విపక్ష ఇండియా కూటమి నేతలకు ప్రకాష్ అంబేడ్కర్ లేఖ

ముంబై : రానున్న లోక్‌సభ ఎన్నికలకు మహారాష్ట్రలో ఇండియా కూటమి పార్టీలు త్వరగా సీట్ల సర్దుబాటును పూర్తి చేయాలని ఎంవీఏ నేతలను బహుజన్ వికాస్ అఘడి మాజీ చీఫ్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మనవడు ప్రకాష్ అంబేడ్కర్ కోరారు. సీట్ల పంపిణీలో జాప్యంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీల మధ్య విభేదాలతో సీట్ల సర్దుబాటులో జాప్యం తలెత్తడంపై ప్రకాష్ అంబేడ్కర్ విచారం వ్యక్తం చేశారు.కాంగ్రెస్, శివసేన (యూబీటీ) మధ్య దాదాపు పది సీట్లపై, కాంగ్రెస్, సేన, ఎన్సీపీ (ఎస్పీ)ల మధ్య దాదాపు 5 సీట్లపై ఏకాభిప్రాయం కుదరలేదని తాను అర్థం చేసుకున్నాని, అందుకే ఎంవీఏలో సీట్ల సర్దుబాటు ఖరారు కావడంలో జాప్యం జరుగుతున్నదని ప్రకాష్ అంబేడ్కర్ ఎంవీఏ నేతలకు రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. తాను ఏఐసీసీ మహారాష్ట్ర ఇన్‌చార్జ్ రమేష్ చెన్నితలతో మాట్లాడానని, ఉద్ధవ్ నేతృత్వంలోని శివసేనతో చర్చలు కొలిక్కిరాకపోవడంతో పీటముడి కొనసాగుతున్నదని అన్నారు.బీజేపీ-ఆరెస్సెస్‌లను కూలదోసేందుకు సీట్ల పంపకాలపై నిర్ణయం తీసుకునేందుకు వీలైనంత త్వరగా తనను కలవాలని వీబీఏ నేత ప్రకాష్ అంబేడ్కర్ కాంగ్రెస్‌ను కోరారు. మరోవైపు ప్రకాష్ అంబేడ్కర్‌తో సంప్రదింపులు కొనసాగుతున్నాయని, ఆయన త్వరలో ఇండియా కూటమిలో చేరతారని మహారాష్ట్ర విపక్ష నాయకుడు, కాంగ్రెస్ నేత విజయ్ వడెట్టివర్ తెలిపారు. రాహుల్ గాంధీ చేపడుతున్న యాత్రలో పాల్గొనాలని ఇండియా కూటమి తరపున ప్రకాష్ అంబేడ్కర్‌ను ఆహ్వానిస్తామని చెప్పారు.

స్వల్ప లాభంతో ముగిసిన సెన్సెక్స్.. ఫ్లాట్‌గా ముగిసిన నిఫ్టీ..!

దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్ప లాభాల్లో ముగిశాయి. సోమవారం మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిసిన విషయం తెలిసిందే. ఇవాళ ఉదయం సూచీలు ఫ్లాట్‌గా మొదలయ్యాయి. ఆ తర్వాత కోలుకొని కోలుకున్నాయి. ప్రారంభంలో సూచీలు పడిపోయినా.. తిరిగి పుంజుకున్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 73,516.42 పాయింట్ల వద్ద ట్రేడింగ్ మొదలైంది. ఇంట్రాడేలో కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. ఒక దశలో 74,004.16 పాయింట్ల గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 165.32 పాయింట్ల లాభంతో 73,667.96 వద్ద ముగిసింది. నిఫ్టీ ఫ్లాట్‌గా ముగిసింది. కిత్రం సెషన్‌తో పోలిస్తే నిఫ్టీ 22,335.70 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత 22,452.55 పాయింట్ల గరిష్ఠానికి పెరిగింది.ఆ తర్వాత ఒడిదొడుకులను ఎదుర్కొన్నది. చివరకు 3.05 పాయింట్లు పెరిగి.. 22,335.70 వద్ద స్థిరపడింది. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, ఎల్‌టీఐఎండ్‌ట్రీ, మారుతీ సుజుకీ, ఇన్ఫోసిస్ టాప్ గెయినర్లు నిలిచాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, సిప్లా, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, అదానీ పోర్ట్స్, ఎస్‌బీఐ నష్టపోయాయి. సెక్టోరల్‌లో ఐటీ మినహా మిగిలిన అన్ని సూచీలు రియాల్టీ ఇండెక్స్ దాదాపు 3.5 శాతం, పీఎస్‌యూ బ్యాంక్ 2 శాతం చొప్పున క్షీణించగా, క్యాపిటల్ గూడ్స్, ఎఫ్‌ఎంసీజీ, హెల్త్‌కేర్, మెటల్, పవర్ ఇండెక్స్ ఒక్కొక్కటి ఒక్కోశాతం పడిపోయాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.3 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 2 శాతం పతనమయ్యాయి.

కాంగ్రెస్‌పై మండిపడ్డ మహారాష్ట్ర సీఎం.. కారణం ఇదే..

2024 ఎన్నికల తర్వాత బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తుందని ఎంపీ 'అనంత్ కుమార్ హెగ్డే' చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా విమర్శిస్తోంది. ఈ విమర్శలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి 'ఏక్‌నాథ్ షిండే' మండిపడ్డారు. అనంత్ కుమార్ హెగ్డే చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే.. న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ.. బీజేపీపై విరుచుకుపడ్డారు. బీఆర్ అంబేద్కర్‌పై బీజేపీకి నమ్మకం ఉంటే రాజ్యంపై వ్యాఖ్యానించిన వ్యక్తిని పార్టీ నుంచి తరిమికొట్టాలి. ఇలాంటి విషయాలపైన మోడీ మౌనంగా ఉంటారు, మరోవైపు రాజ్యాంగాన్ని పరిరక్షించడం గురించి చెబుతుంటారని ఖర్గే అన్నారు.బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని పూర్తిగా ఆమోదించకపోవడం దురదృష్టకరం. ఒక వైపు, రాజ్యాంగాన్ని ఎప్పటికీ మార్చబోమని ప్రధాని చెబుతారు. మరోవైపు, సవరించడానికి మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరమని చెబుతుంటారని అన్నారు.ఖర్గే చేసిన వ్యాఖ్యలపై ఏక్‌నాథ్ షిండే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో దేశ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్, ఇండియా కూటమి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అత్యున్నత స్థానాన్ని కలిగి ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమాజంలోని అట్టడుగు వర్గాలకు, ఇతర వెనుకబడిన తరగతులకు న్యాయం జరిగేలా చూస్తారు. గత ఐదేళ్లపాటు మోదీ దేశంలో 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందించారని షిండే వ్యాఖ్యానించారు.

మిరప పంట గిట్టుబాటు ధర లేదన్న బాధతో రైతు గుండెపోటు తో మృతి..!

టిడిపి నేతలు తిక్కారెడ్డి ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు ఆర్థిక సాయం..!

శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్ :పెద్దకడబూరు మండలంలోని చిన్న తుంబలం కు చెందిన రైతు కటికె ఖాదర్ తాను పండించిన మిరప పంటకు గిట్టుబాటు ధర లేనందున బాధతో గుండెపోటుతో మృతి చెందారు, దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు గా బోరున విలపించారు, విషయం తెలుసుకున్న మంత్రాలయం ఇంచార్జ్ తిక్కారెడ్డి తరపున మట్టి ఖర్చులకు టిడిపి గ్రామ నేత వీరేష్ గౌడ్, పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు, మృతి చెందిన కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు, ఏ కష్టం వచ్చినా మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, ఇందులో టిడిపి నేతలు శివ, చంద్రశేఖర్,నరసింహులు, హనుమంతు, సిద్ధప్ప, మహాదేవ,ఈరన్న, తదితరులు పాల్గొన్నారు,

వైయస్సార్ హెల్త్ క్లినిక్ వద్ద పెంటదిబ్బలను తొలగించరా..!

పెంట దిబ్బలు దర్శనం మివ్వడం విశేషం..!



శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్ :పెద్ద కడుబూరు మండలంలోని కమ్మలదిన్నె గ్రామంలో రూ.20.80 లక్షల వ్యయంతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనం ప్రారంభోత్సవానికి ముస్తైవైన ముందు పంట దిబ్బలను సంబంధిత అధికారులు తొలగించకపోవడంపై మంగళవారం పలువురు పెద్దలు గుసగుసలాడారు, కొద్ది గంటల్లో వైసిపి నేతల చేతులమీదుగా ప్రారంభమవుతున్న హెల్త్ సెంటర్ వద్ద పెంట దిబ్బలు దర్శనం మివ్వడం విశేషం అన్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు పెంట దిబ్బలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని వాపోయారు,

ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం

శ్రీ ప్రస్థానం – పాణ్యం ఇన్చార్జి : నియోజకవర్గం పరిధిలోని గడివేముల మండలం పెసరవాయి గ్రామ సచివాలయం లో నవరత్నాలలో భాగంగా జగనన్న ఇస్తున్న ఇంటి స్థలం హక్కు పత్రాలును అర్హులైన లబ్ధిదారులకు మంగళవారం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులుమాట్లాడుతూ..... జగనన్న ప్రతిష్టాత్మకంగా చేపట్టినఇంటి స్థలాల పత్రాలను అర్హులైన ప్రతి ఒక్కరూ, రిజిస్ట్రేషన్ అయిన ఇంటి పట్టాలు మహిళలు వారి అవసరాన్ని బట్టి బ్యాంకులో ఉంచిలోన్ తీసుకొనే సౌకర్యం కలదు, సద్వినియోగం చేసుకోవాలని వైఎస్ఆర్సిపి నాయకులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, ద్వారా శ్రీకాంత్ రెడ్డి, గ్రంధి వేముల ఎల్లారెడ్డి, శిరుప శ్రీనివాసరెడ్డి , సర్పంచ్ ఎర్రగుడి శేఖర్, ఎంపీటీసీ సైమన్, వీఆర్వో హరింద్ర, వాలంటరీలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశానికి అధికారులు హాజరయ్యారు : డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్

మార్చ్ 12 ఏలూరు (ప్రస్థానం న్యూస్) దెందులూరు శాసన సభ్యులు కొఠారి అబ్బాయి చౌదరి నిర్వహించిన అధికారిక సమీక్షా సమావేశానికి అధికారులు హాజరయ్యారని, అధికారులు ఎవరు హద్దులు మీరి ప్రవర్తించ లేదని, ప్రవర్తన నియామావళిని ఉల్లంగించలేదని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. ప్రతి శాసన సభ్యులు అధికారులతో తమ నియోజకవర్గం పరిధిలో జరిగిన, జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్షా నిర్వహించడం జరుగుతుందని అదే తరహాలో స్థానిక క్రాంతి కల్యాణ మండపంలో గ్రామ, మండల, జిల్లాస్తాయి అధికారులతో ఎం.యల్.ఎ అబ్బాయి చౌదరి సమీక్షా నిర్వహించారని తాను దెందులూరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి అయినందున సమీక్షకు హాజరయ్యానని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. 'అధికారులా వైకాపా కార్యకర్తలా' అనే శీర్షికన ప్రముఖ దినపత్రికలో (మా పత్రిక కాదు) సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనకు సంభందించి ప్రచురణ ఆయన వార్తను ఆయన తప్పుపట్టారు. జిల్లాలో స్వీప్ నోడల్ అధికారిగా ఓటర్లను అప్రమత్తం చేస్తూ ఏథికల్ ఓటింగు గురించి, ఓటింగ్ శాతం పెంపుకోసం విశేషంగా కృషి చేస్తున్న తాను తప్పుడు విధానాలకు తావివ్వనని అన్నారు. అలాగే ఎన్నికల నోటిఫికేషన్ రాలేదని, ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో లేదని అందుకే శాసన సభ్యులు కొఠారి అబ్బాయి చౌదరి ఆదేశాలు మేరకు సమీక్షా సమావేశానికి అధిక సంఖ్యలో అధికారులు హాజరయ్యారని అన్నారు. అధికారులు అందరు ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాలు పాటించవలసి ఉన్నందును భవిషత్తులో మరింత అప్రమత్తంగా ఉంటామని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు.

ప్రజల వద్దకే పాలన తెచ్చిన ఘనత జగన్ దే..!

పలు అభివృద్ధి పనులు ప్రారంభం..!

అట్టహాసంగా ఆర్బికే ప్రారంభం..!

వైసిపి నేతలు, వై ప్రదీప్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,

శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్:పెద్ద కడుబూరు మండలంలోని దొడ్డిమేకల, కల్లుకుంట, కంబళదిన్నే గ్రామాలలో పాలు అభివృద్ధి పనులను వైసిపి యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి, ఎంపీపీ శ్రీవిద్య ,జడ్పిటిసి రాజేశ్వరి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్ డెవలప్మెంట్ అభివృద్ధి డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, రవిచంద్ర రెడ్డి, విజేంద్రారెడ్డి, గ్రామ సర్పంచులు చంద్రశేఖర్,రామాంజనేయులు, మాజీ ఎంపీపీ రఘురాం, ఏవో వరప్రసాద్, వైద్య అధికారిని పరిమిళ ,తో కలిసి ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏపీలో ప్రజల వద్దకే పాలన తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కిందని స్పష్టం చేశారు, దొడ్డి మేకలలో 40 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయ ప్రారంభించడం జరిగిందని తెలిపారు, అలాగే కంబళదిన్నెలో 20 లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్ బి కే 20,80, లక్షల వ్యయంతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్ నూతన భవనాలు ప్రారంభించడం మన ప్రభుత్వానికి అద్దెక్కిందని వాపోయారు, సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శమని రాజన్న రాజ్యం మన జగనన్న పాలనలోనే చూస్తున్నామని తెలిపారు, ప్రభుత్వ పాలన ప్రజల వద్దకే తీసుకొచ్చి, జగనన్న పాలన లో మీ కుటుంబానికి మీకు మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండి,అని అడిగిన ఏకైక నాయకుడని ప్రజా మద్దతుతో 2024లో మళ్లీ సీఎం గా జగనన్న ప్రభుత్వం నేలకోల్పుతారని ధీమ వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, ముక్కరన్న, అల్లప్ప, నరసప్ప ,మారన్న, ఆంజనేయ ,ఆల్లయ్య, యోగేంద్ర, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ,ఆర్ బి కే సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ...

కర్నూలు, మార్చి 12: – రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కర్నూలు నగర సమీపంలోని జగన్నాథ గట్టుపై ఈనెల 14 వ తేదీన జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్న సందర్భంగా మంగళవారం ఓర్వకల్లు ఎయిర్ పోర్టు, హెలిపాడ్, సభాస్థలి వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన , ఎస్పీ కృష్ణ కాంత్ పరిశీలించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రిని కలవడానికి వచ్చే ప్రముఖులకు టెంట్, వెహికల్ పార్కింగ్ తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు..అన్ని వైపులా బారికేడ్ నిర్మించాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.వేదిక ఎదురుగా దాదాపు 1000 మంది పైగా కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రీన్ రూము ఏర్పాటు చేయాలని సూచించారు .. ముఖ్యమంత్రి సెక్యూరిటీ అధికారుల సూచనల మేరకు ప్రాంగణం మొత్తం ఔటర్ బారి కేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే సభా ప్రాంగణంలో, హెలిపాడ్ ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ ఎన్నికల్లోచంద్రబాబుకు పట్టం కట్టండి

డా. మాచాని సోమనాథ్

ఎమ్మిగనూరు,ఈ ఎన్నికల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకు పట్టం కట్టి ఆదరించి "రాక్షస పాలన" ను అంతమొందించాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి నాయకులు ×డాక్టర్ మాచాని సోమనాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలో 2 వ వార్డు,తేరు బజార్, సందుగుడి, గంగమ్మ బావి,మల్లారి వీధులలో బాబు షూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీపై ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చేనేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. చేనేతల కోసం దేశంలోనే మొదటిసారిగా నారా చంద్రబాబు నాయుడు తన హాయంలో ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్స్ సిటీ ఏర్పాటు చేశారని తెలిపారు. వెంకటగిరిలో.. రూ.300 కోట్లతో సిల్క్ పరిశ్రమను ఏర్పాటు చేసి, త్రిఫ్ట్ హాబిట్ 8 శాతమును 16 శాతం కు పెంచి నైపుణ్య, శిక్షణ, మార్కెట్ కు అనుగుణంగా ఉత్పత్తుల సాధనకు రూ.10 కోట్లతో.. శిక్షణ ఇచ్చారన్నారు. చేనేతలకు పావలా వడ్డీ రుణాలతో పాటు సబ్సిడీలతో 12 పథకాలు అమలు చేసి ఒక్కో కుటుంబానికి ఏటా రూ.50 వేలు లబ్ధి చేకూర్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. నూలు, రంగులు, రసాయనాలపై ఉన్న సబ్సిడీని 10 శాతం నుండి 40 శాతమునకు పెంచి చేనేతలకు చంద్రన్న ఎంతో మేలు చేశాడని తెలిపారు. ఎమ్మిగనూరు ప్రాంతంలో చేనేతలు అధికంగా ఉన్నారని గమనించిన చంద్రబాబు నాయుడు చేనేతలను ఆదుకునేందుకు బనవాసి గ్రామంలో టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుకు 91.31 ఎకరముల భూమిని కేటాయిస్తే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ జీవోను రద్దు చేసి చేనేతలకు అన్యాయం చేశారని ఆవేదన చెందారు. జగన్ ఐదేళ్ల పాలనలో.. 20% మందికే నేతన్న నేస్తం అందిందని దుయ్యపడ్డారు. చేనేతలు మరోసారి మోసపోకుండా చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కదిరికోట ఆదెన్న, కే.యం.డి అబ్దుల్ జబ్బర్, రోజా ఆర్ఫ్ ఉసేని, చేనేత విభాగం నాయకులు ధణ, కామర్తి గంగాధర్, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు కంపాడు చిన్న రంగన్న, వన్నెల మోష, ఆఫ్గన్ వలి భాష,6 వ వార్డు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలన దేశానికే ఆదర్శం..!

కేక్ కట్ చేసి వైసిపి శ్రేణులు సంబరాలు..!

శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్ :పెద్దకడబూరు మండలంలో వైసిపి 14 వ ఆవిర్భవ దినోత్సవం వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు,ఏపీలోని వైసీపీ పాలన దేశానికి ఆదర్శమని ఎంపీపీ శ్రీవిద్య, వైసీపీ , రోడ్ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్ర రెడ్డి, సర్పంచ్ రామాంజనేయులు, దొడ్డి మేకల సర్పంచ్ చంద్రశేఖర్, వెంకటేశ్వర రెడ్డి, స్పష్టం చేశారు, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, ఒకరికొకరు స్వీట్లు పంచుకున్నారు, ఐదేళ్ల లో వైసీపీ సంక్షేమ పాలన అందించిందన్నారు, ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు మాజీ ఎంపీపీ రఘురాం ,ముక్కరన్న, జడ్పిటిసి జామ్ రాజేశ్వరి, శివరెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య

శ్రీ ప్రస్థానం – పాణ్యం ఇంచార్జి : పాణ్యం నియోజకవర్గం పరిధిలోని గడివేముల మండలం చిందుకూరు గ్రామంలో మంగళవారము పశు వుల వెంకటేశ్వరమ్మ వయస్సు 51 వ సంవత్సరము ఆమె గత పది సంవత్సరాలుగా మూర్చ వ్యాధితో బాధపడుతూ నరాల బలహీనత ఉండడం వలన తనకు తాను తిట్టుకుంటూ చనిపోవాలని ఉద్దేశంతో ఇంట్లో గడ్డి మందు తాగి మంగళవారము 10 గంటల కాలం అప్పుడు వాంతులు చేసుకుంటుండగా మృతురాలి కుమారుడు పశుల శివ కనిపెట్టి నంద్యాల జిజిహెచ్ నందు చికిత్స పొందుతూ కొలుకు లేక మధ్యాహ్నం మృతి చెందినట్లు ఫిర్యాదు ఇచ్చిన రిపోర్టు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి టి వెంకటసుబ్బయ్య తెలిపారు.

ఎమ్మిగనూరులో వైసీపీ జెండాను ఎగరవేస్తాం

8 :-బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు

ఆదోని/శ్రీ ప్రస్థానం (ప్రతినిధి) చేనేత బాంధవ్యుల ఆత్మీయ సమ్మేళనం బహిరంగ సభ నందు ఎమ్మిగనూరు నియోజకవర్గం సమన్వయకర్త(కాబోయే ఎమ్మెల్యే)శ్రీమతి బుట్టా రేణుకని గౌరవప్రదంగాకలవడంజరిగింది బి. సి.ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు, పగడాల కోదండ ఈరోజు చేనేత బాంధవ్యుల ఆత్మీయ సమ్మేళనం వారి బహిరంగ సభ ఎమ్మిగనూరు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక ఏర్పాటు చేయడమైనది. ఈసమావేశములో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు పాల్గొని బుట్టా రేణుకని పూలబొకేతో సన్మానించి గౌరవప్రదంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు మాట్లాడుతూ రేపు జరగబోయే 2024 ఎలక్షన్ నందు శ్రీమతి బుట్టా రేణుకని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరికీ పిలుపునివ్వడం అయినది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు నక్కలమిట్ట శ్రీనివాసులు , బీసీ కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు పగడాల కోదండ, కామ్లే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బద్వేల్ లో తెలుగుదేశం పార్టీ ప్రజా ఆశీర్వాద యాత్ర

సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం

ప్రజా ఆశీర్వాద యాత్రలో తెలుగుదేశం పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి, పార్టీ ఇంచార్జి బొజ్జ

బద్వేలు ,బద్వేలు నియోజకవర్గం, బద్వేలు మునిసిపాలిటీ పరిధిలోని రాధా కృష్ణ ఫంక్షన్ హాల్, కొండా రెడ్డి నగర్, నౌషాద్ హాల్ సర్కిల్, సరస్వతి స్కూల్ లైన్, నాగభూషణం లైన్, కొలిమి లైన్, లాయర్ ప్రసాద్ లైన్, ఆంజనేయ స్వామి పంక్తి, ఆంజనేయ స్వామి సర్కిల్, శేఖర్ హాల్ వెనుక లైన్, కోదండ రామ్ రైస్ మిల్లు లైన్, ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో ని ప్రజలకు వివరిస్తూ, బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జా రోశన్న గారిని సైకిల్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరిన యువనేత రితేష్ రెడ్డి .ఇంటింటి ప్రచారంలో భాగంగా యువనేత రితేష్ రెడ్డి గారు మరియు ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్న గార్ల తో గ్రామ ప్రజలు వారి ఇబ్బందులను, సమస్యలను, (రోడ్లు, డ్రైనేజీ సమస్యలు) విన్నవించుకోగా ×అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే మీ ప్రతీ సమస్యలను పరిష్కరిస్తామని మాట ఇచ్చిన యువనేత రితేష్ రెడ్డి, అభ్యర్థి బొజ్జా రోశన్న .ప్రచారంలో బద్వేల్ పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంగళరెడ్డి తెలుగుదేశం నాయకులు గురు రాజా విజయకుమార్ బార్ సంగం అధ్యక్షుడు పి వి ఎన్ ప్రసాద్ వేణుగోపాల్ రెడ్డి కొలవాలి వేణుగోపాల్ గంటా వెంకట యాదవ్ పలువురు నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757